జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 06 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 120 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:57 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రోజుకు 10గంటల వరకు పని

### పనివేళలను సవరించిన ప్రభుత్వం

హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు

మిగతా1 2లో..

## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

### స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

యాదగిరిగుట్ట,జూలై5(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం

మిగతా 2లో..

## టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

### 24మంది మృతి.. 30మంది బాలికల గల్లంతు

న్యూయార్క్,జూలై5(ప్రజాజ్యోతి): అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో

మిగతా 12 లో..



## భారీ వర్షాలు, వరదలతో హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72మంది మృతి చెందారని వెల్లడి
- 700కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్న సీఎం సుఖ్వీందర్

సిమ్లా,జూలై5(ప్రజాజ్యోతి): హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి.

మిగతా 12 లో..



## బీజేపీ విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టంలేదు

### మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ

అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

గజమాలతో సత్కరించిన బీజేపీ అగ్రనేతలు



హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు.

మిగతా 12 లో..

## చిన్నారులపై లైంగికదాడి కేసుల్లో

# కఠిన శిక్షలు



- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు.

మిగతా 2 లో..



వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా

# సిద్ధమే

### సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా

- ఎవరు రైతులకు మేలు చేశారో.. చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసీఆర్ అవసరం లేదు.. నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ ప్రతిసవాల్



హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.

మిగతా 2 లో..



## స్టాంప్ సవరణ చట్టంకోసం

# కసరత్తు

### అసెంబ్లీలో సవరణకు నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి
- ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి
- రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు–2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ

మిగతా 12 లో..

## అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు?

- చర్చటంలే ప్రెస్‌క్లబ్‌లో పెడతారా?
- కేటీఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్
- బీఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి

హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్

మిగతా 12 లో..

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

వరంగల్,జూలై5(ప్రజాజ్యోతి): మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది.

మిగతా 12 లో..

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

### అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు



హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు– ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు– చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# సంపాదకీయం

## ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి.

అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

### వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా

# సిద్ధమే

మొదటిపేజీ తరువాయి..

ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు..

ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

### స్టాంప్ సవరణ చట్టంకోసం

# కసరత్తు



మొదటిపేజీ తరువాయి..

రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు.

భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు- పేర్కొన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్‌వో, వీఆర్‌ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

### చిన్నారులపై లైంగికదాడి కేసుల్లో

# కఠిన శిక్షలు

మొదటిపేజీ తరువాయి..

ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉ



న్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

ముంబై,జూలై5(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు



20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# రోజుకు 10గంటల వరకు పని

మొదటిపేజీ తరువాయి..

అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

మొదటిపేజీ తరువాయి..

సాగించారు. నమో నారసింహ అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా



గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

# రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం

### ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన

### త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి



రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు- తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు- సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు- తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు- చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు- అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# సీజనల్ వ్యాధులు సోకకుండా సుర్జాపూర్‌లో వైద్య శిబిరం




**ఖానాపూర్ జూలై 5(ప్రజాజ్యోతి) :** గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా ఖానాపూర్ మండలం సుర్జాపూర్లో పెంబి పిహెచ్ సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ యూఓ రాజు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందనిఅన్నారు ఇందులో గర్భిణీ స్త్రీలకు,పసిపిల్లలకు, వృద్ధులకు హెల్త్ చెకప్ లు చేశామని అదేవిధంగా గర్భిణి స్త్రీలకు నెలవారి ఆరోగ్య పరీక్షలు చేసి కొత్తగా వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరిరక్షణ కోసం నెల వారి బుక్కులలో పేర్లు నమోదు చేశామని తెలిపారు. అలాగే పసిపిల్లలకి నెలవారి టీకాలని వేశామని, గ్రామంలో అనారోగ్యంతో ఉన్నవారికి పరీక్ష చేసి అవసరమైన మందులు అందజేశామని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని ఇండ్లలో, ఇంటి ఆవరణలో నీటి నిల్వ ఉంచకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండే ప్రదేశాలను దోమలు నివాసం ఏర్పరచుకొనే అవకాశం ఉందని, అలా ఉండటం వలన వ్యాధులు వ్యాపిస్తాయని, అదే విధంగా తినే ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని అలా ఉంచకపోతే ఈగలు వాలే అవకాశం ఉందని, అలాంటి వాటిని తింటే దానితో మలేరియా, టైఫాయిడ్,డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని,ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు యోత్సేన,రజిత, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి పెండింగ్లొ గల 16 కోట్ల 43 లక్షల 87 వేల నిధులు మంజూరు చేయాలి

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, ఫైనాన్స్ సెక్రటరీలను కలసి వినతి పత్రం అందజేసీన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూలై 5 (ప్రజాజ్యోతి) :** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా ఆదివాసీల అభివృద్ధికి నిధులు వెంటనే కేటాయించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఆర్థిక కార్యదర్శులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పీవీటీజీలు కోలాం, తోటిలు, చెంచులు, కొండరెడ్లు ఐటిడిఎ సిసిడీపీ లతో నిర్మించుకున్న ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న 16, కోట్ల43 లక్షల87 వేల రూపాయల బిల్లులను త్వరగా విడుదల చేయాలని వివరించారు రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియలకు కార్యాలయాలలో కలసి సంపూర్ణ వివరాలను వినతి పత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేబొజ్జు మాట్లాడుతూ. పివిటిజిలు అప్పులు చేసి ఇండ్లను నిర్మించారని, త్వరగా నిధులను విడుదల చేయాలని కోరారు. సంబంధిత రాష్ట్ర వెల్ఫేర్ అధికారులు స్పందిస్తూ నెల రోజుల్లోగా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యేఅన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు ఉన్నారు.

# మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 05 ప్రజాజ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో చేపట్టిన మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పంచాయతరాజ్ ఈ ఈ అజ్మీర కృష్ణ తో కలిసి పరిశీలించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని ఈప్రత్యేక 5 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అక్టోబర్ నెల చివరివారంలోగా పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాలని సదరు కుత్తేదారును ఆదేశించారు పనులలో నాణ్యత ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు రోజు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో జనకాపూర్ లో గల ఆర్. ఆర్. కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అరత గల ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలని బేస్ మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు సంబంధించి వివరాలు పోర్టల్ లో నమోదు చేయడం ద్వారా ప్రతి సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్ స్లాబ్ పూర్తయిన వారికి విడతల వారీగా నగదు జమ చేయడం జరుగుతుందని లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని లబ్ధిదారులు మీ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ప్రతి లబ్ధిదారుడికి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిఎల్ఓలకు శిక్షణ





**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి) :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు, శనివారం తాండూరు మండల తహసిల్దార్ జ్యోత్స్న ఆద్వర్యంలో మండలంలోని బీ.ఎల్.ఓ లకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరికృష్ణ మాట్లాడుతూ ఇందులో భాగంగా 18 సం" రాలు నిండిన ప్రతీ పౌరుడు కచ్చితంగా ఓటును కల్గి ఉండాలని ఓటు జాబితాలో ఏవైనా పొర పాట్లు ఉన్నట్లు అయితే సరి చేసుకోవడానికి డోర్ టూ డోర్ సర్వే లో పూర్తీ స్థాయిలో విచారించి పకడ్బందీగా నిర్వహించాలని ఫైనల్ ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు అయిన లేనట్లయితే వారి వద్ద నుండి ఫారం 6 తీసుకొని వెంటనే నమోదు చేయాలని తెలిపారు ఓటరు జాబితాలో అరత కలిగిన ప్రతి వ్యక్తి పేరు తప్పని సరిగా నమోదు అయి ఉండాలని సూచించారు ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశ నిర్దేశం చేశారు అరులైన వారికి ఓటుకు అవకాశం కల్పించాలని అది పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని సవివరంగా బీ ఎల్ ఓ లకు వివరించారు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కూడా బీ ఎల్ ఓ లను హెచ్చరించారు ఆర్డిఓ హరికృష్ణ ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ హరి ప్రసాద్ రమేష్ లు బి ఎల్ ఓ లకు శిక్షణ ఇచ్చారు ఈ సమావేశం లో నాయబ్ తహశీల్దారు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఎజాజిద్దీన్ పద్మజ మండలంలోని బి ఎల్ వోలు పాల్గొన్నారు.


# మొక్కలు నాటడం మన అందరి బాధ్యత



**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్మా తాండూరు మండలం రేపల్లెవాడ సెయింట్ థెరిస్సా హైస్కూల్లో తెలంగాణ హరితహారం లో భాగంగా పాఠశాల ఆవరణలో చెట్లను నాటడం జరిగిందని ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ తెలియజేశాడు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్ల యొక్క ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, ప్రతి విద్యార్థి కూడా బాధ్యతగా తీసుకొని ఇంటి దగ్గర గాని ఇంటి పరిసర ప్రాంతాలలొ ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, మొక్కలను పెంచడం అనేది బాధ్యత గా భావించాలని తెలియజేశారు, మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందడమే కాకుండా సకాలంలో వర్షలు కురుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జోస్, స్టాఫ్ సెక్రటరీ సిస్టర్ లీజి, సిస్టర్ రెన్సీ, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# "విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

## బాసర ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**ఖానాపూర్ జూలై 5 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ ప్రభుత్వ హై స్కూల్ కు చెందిన 9 మంది విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు ఈ సందర్భంగా వి డి సి పాఠశాల బృందం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తే విజయం సాధిస్తారని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అడ్వాల శంకర్ అన్నారు. మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. నిర్మల్ జిల్లాలో 34 సీట్లు రాగా అందులో 9 మస్కాపూర్ పాఠశాలకే రావడం సంతోషదాయకం అన్నారు. అనంతరం సీటు సాధించిన కట్టేకోల శ్రీవల్లి,జూజారే రాజు,సముద్రాల స్నిగ్ధ,మేడిపల్లి ఆదర్శిని,బక్కశెట్టి రోహిత్ రాజ్,మైలారం హర్షిణి,కొట్టె హర్షవర్ధన్,షేక్ రాహిల్,మైస నందిని లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,ఖానాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొనికెని దయానంద్,గ్రామాభివృద్ధి ఉపాధ్యక్షులు ఇనుముల స్వామి,కోశాధికారి రాచ లక్ష్మణ్,బొజ్జ వెంకటేష్,అడిదెల మహేందర్,అడిదెల మహిపాల్,అడ్వకేట్ బాశెట్టి శివకుమార్,టీచర్లు కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్,బాదోల్ల రవి,రాపర్తి కిషన్,సయ్యద్ ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన బిజెపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ11 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దారా కళ్యాణి ఆధ్వర్యంలో బజార్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చాజిల్లా అధ్యక్షులకు కోడి రమేష్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ప్రతి షాప్‌ను సందర్శిస్తూ వ్యాపారులు, స్థానిక ప్రజలను కలుస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి తీసుకొచ్చిన పథకాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకున్న కీలక నిర్ణయాల గురించి తెలియ జేస్తూ ప్రకారం నిర్వహించడం జరిగింది. ఈ కారక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్, యర్రోజు శ్రీనివాస్, దూది ప్రకాష్, పుల్లూరి రాము, కోధాటి కళావతి, పుల్లె ప్రశాంత్, గంపల చంద్రమౌళి, జీధుల రాములు, తోటపల్లి ఓం సాయి వేల్పుల రాజయ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడిని పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూలై 5(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,నిర్మల్ జిల్లా ఇంచార్జి రాం భూపాల్ గౌడ్, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు,తదితరులు ఉన్నారు.

# కుంటాలలో మొక్కలు నాటిన అధ్యాపకులు



**కుంటాల, జూలై 05 (ప్రజాజ్యోతి):** శనివారం రోజున కుంటాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ బోర్డు వారు ఇచ్చిన ప్లాంటేషన్ లక్ష్యంలో భాగంగా కళాశాల కు 220 మొక్కలు నాటాలని ఆదేశించిన మేరకు ఈ రోజు కళాశాలలో 16 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం ఇంచార్జీ ప్రిన్సిపాల్ %ఈజీ%. సురేష్, అధ్యాపకులు బండారి గజేందర్,ఉమేష్, రమ్య, ముత్యం, చిరంజీవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్




**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 5 జూలై :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పెళ్లి అయి నెలలు గడుస్తున్నా కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందడం లేదని పేదింటి బిడ్డ పెళ్లి అంటే సకాలంలో చెక్కులు అందెజేసే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. తులం బంగారపు హామీ దేవుడెరుగు కానీ కనీసం చెక్కులైనా సకాలంలో అందజేస్తే పేదవారికి న్యాయం జరుగుతదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ తాసిల్దార్ శ్యాంసుందర్. డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్ ఆర్ ఐ నుర్ సింగ్. మండల నాయకులు కార్యకర్తలు.అభిమానులు పాల్గొన్నారు.

# హెర్బల్ లైఫ్ ద్వారా ఆరోగ్యం, ఆదాయం, గౌరవం





**బెల్లంపల్లి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ ఏసి ఫంక్షన్ హాల్‌లో పట్టణంలోని ప్రముఖ వెల్నెస్ సెంటర్ ఎల్ కే న్యూట్రిషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వ్యాఖ్యాతగా రాజమండ్రి నుండి పోసిస్ సోనియా దంపతులు హాజరయ్యారు, హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ద్వారా ప్రజలకు అధిక బరువు వల్ల కలిగే నష్టాలను వివరించారు, అలాగే హెర్బల్ లైఫ్ ద్వారా ఆదాయ మార్గాలు కూడా ఉన్నాయని, అందరూ హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ వాడి తద్వారా వాటి ఫలితాలను పొందాలని వివరించారు, స్థానిక ఎల్ కె న్యూట్రిషన్ నిర్వాహకురాలు కవిత లక్ష్మణ్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ కే న్యూట్రిషన్లో హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ వాడి తాము ఎంతో ఫలితం పొందామని పాల్గొన్న సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఎల్ కే న్యూట్రీషియన్ వినియోగదారులు పాల్గొన్నారు.

# బెజ్జూర్‌లో ఎమ్మెల్యే హరీష్ బాబు పుట్టినరోజు వేడుకలు...



**బెజ్జూర్ జులై05 (ప్రజాజ్యోతి):** బెజ్జూరు మండల కేంద్రంలో శనివారంనాడు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్వాయి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామల తిరుపతి, తంగేడి పల్లి నీలేష్, అన్నారంతిరుపతి, పొన్న ప్రవీణ్, తిరుపతి, బాలు, రాకేష్, శ్యామ్, సాయి, సంతోష్ బక్కన్న, విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న తాజ్ బాబా సేవా సమితి




**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో యాజకునికి సవరం మరియు బట్టలు తొడిగించి అన్నం పెట్టడం జరిగింది, ఈ సందర్భంగా తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల నుంచి ఒక యాచకుడు రోడ్డుపై దుర్వాసనతో తిరుగుతుండడం గమనించిన ఉస్మాన్ వెంటనే స్పందించి ఆ యాచకునికి క్షవరం చేయించి దుస్తులు ధరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రోషన్ ఉమెన్ క్రిష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు గ్రామవాసి కనపడట్లేదు

- సోమవారం అనే గ్రామం సూర్యాపేట జిల్లాకు పని కోసం వెళ్లిన వ్యక్తి కనపడటం లేదు
- ఎవరికైనా కనపడినట్లయితే మాకు సమాచారం తెలపండి కుటుంబ సభ్యులు



**గద్వాల(ప్రజా జ్యోతి) జులై 05:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామంలో వడ్డే గోవిందు అనే వ్యక్తి అన్ని పనులు చేసేవాడు అయితే గత పది రోజుల క్రితం జీవనోపాధి కోసం పూడూరు గ్రామం నుండి సూర్యాపేట జిల్లా నేడుచెర్ల మండలం సోమవారం అనే గ్రామానికి తన జీవనోపాధి కోసం వెళ్లడం జరిగింది,అయితే అక్కడ నాలుగు రోజులు పని చేయడం జరిగింది,ఆ తర్వాత కనపడకపోవడంతో గోవిందు కుమారులు వెతకడం మొదలుపెట్టారు అయితే ఏమాత్రం ఆచూకీ తెలకపోవడంతో తన కుమారులు మా నాన్న కోసం ఎక్కడ వెతికినా కనపడడం లేదు కాబట్టి పేపర్ స్టేట్మెంట్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది ఎవరికైనా మా నాన్న కనపడినట్లయితే మాకు సమాచారం ఇవ్వాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నామని తెలపడం జరిగింది.గద్వాల్ జిల్లా గద్వాల్ మండలం గూడూరు గ్రామం 8919445644 దయచేసి ఈ నెంబర్ కి కాల్ చేయండి.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్





**నాగర్ కర్నూల్ జులై 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఈవీఎం గోడౌన్ తనిఖీ చేయాల్సిన నిబంధన ఉందని తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం తనిఖీలను కచ్చితంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈవీఎంల భద్రతకు ఎన్నికల ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి నెలా నిర్దేశిత తేదీకి ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ ఈవీఎంల నిల్వ పరిస్థితులు, గోడౌన్‌లో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. గోడౌన్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరు, గోడౌన్‌లో ఉన్న సీల్స్ (ముద్రలు) వివరాలు, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను తెలుసుకొన్నారు. భవిష్యత్‌లో కూడా భద్రతకు ఏ మాత్రం లోటు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవికుమార్, బాలకృష్ణ, ఎండి హుస్సేన్, రామకృష్ణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంల గోదాము

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, జులై 05 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయం దగ్గర ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తొలి ఏకాదశి చేస్తే అనేక పాపాలు పోతాయి

నేడే ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి..

**దేవరకద్ర జులై 5 ప్రజా జ్యోతి** ఆషాడశుద్ధ తొలి ఏకాదశి ఆదివారంవస్తోంది.. ఆరోజున ఇలా చేస్తే జన్మ జన్మల పాపాలు పోతాయట ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా వ్యవహరిస్తారు. హైందవులకు ఇది మహా పర్వదినంఈరోజు నుంచి ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో మొదటిది అత్యంత శ్రేష్ఠమైంది. ఈ పర్వదినాన 'గోపద్మ వ్రతం' ఆచరిస్తారు. నేటినుంచి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు 'చాతుర్మాస్య వ్రతం' అవలంబిస్తారు.అనేక వ్యాధులకు మూలమైన క్రిమికీటకాలు సంచరించే వర్షకాలం ఇది. ఈ కాలంలో శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది, ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి, మర్నాడు పారణ చేసి, ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు. పురాణగాథ ప్రకారం.యమభటులు తమ దుందుభుల కోసం చర్మం కావాలని కోరారు. చాతుర్మాస్య, గోపద్మ వ్రతాలు ఆచరించనివారి భార్యల నుంచి అది తెమ్మని ఆయన తన దూతల్ని పంపించాడట. నారదుడి ద్వారా విషయం తెలుసుకున్న శ్రీకృష్ణుడు, ద్వారక లోని స్త్రీలందరితోనూ ఆ వ్రతం చేయించాడు. గంగ వంటి తీర్థం, తల్లి వంటి గురువు, విష్ణువు వంటి దైవం, నిరాహారం వంటి తపం, కీర్తి వంటి ధనం, జ్ఞానం వంటి లాభం, ధర్మం వంటి తండ్రి, వివేకం వంటి బంధువు, ఏకాదశి వంటి వ్రతం లేవని భవిష్య, స్కంద పురాణాలు తెలియజెబుతున్నాయి. కృతయుగంలో మురాసురుడు తనకు లభించిన బ్రహ్మవరం వల్ల అహంకాం ్పూరితుడయ్యా డు. దేవతలను, మునులను, నరులను హింసించసాగాడు. మహావిష్ణువు అతడితో వెయ్యేళ్లు యుద్ధం చేసి అలసిన స్థితిలో, 'సింహవతి' అనే గుహలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అప్పుడు స్వామి దేహం నుంచి ఓ కన్య ఉద్భవించి ఆ అసురుణ్ని సంహరించింది. అందుకు ఎంతగానో సంతసించిన ఆయన వరం కోరుకొమ్మన్నాడు. ఆమె– ఏకాదశి తిథిగా, విష్ణుప్రియగా లోకారాధ్య కావాలని కోరుకుంది. అప్పటి నుంచే 'తొలి ఏకాదశి' వ్యవహారంలోకి వచ్చిందని మరో పురాణ కథనం. దుర్వాస మహర్షి శాపం నుంచి విముక్తి పొందడానికి అంబరీష మహారాజు హరిభక్తి పరాయణుడయ్యాడు.ఏకాదశి వ్రతం ఆచరించి, నియ మ నిష్ఠలతో ఉపవసించి, విష్ణు సాయుజ్యం పొందాడంటారు. అలాగే 'సతీ సక్కుబాయి' తొలి ఏకాదశి వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వర్తించి, మహావిష్ణువులో ఐక్యం చెందిందట.దుర్భర దారిద్ర్యంలో మగ్గిన కుచేలుడు ఈ వ్రతం చేసి వాసుదేవుడి అనుగ్రహానికి పాత్రుడయ్యాడని చెబుతారు. అందువల్ల అతడు సిరిసంపదలు, సకల సౌఖ్యాలు అనుభవించగలిగాడంటారు. రుక్మాంగదుడు స్వయంగా తాను ఏకాదశి వ్రతం ఆచరిస్తానే, రాజ్యంలోని ప్రజలందరితోనూ వచేయించాలని సంకల్పించాడు. దీని వల్ల యమలోకానికి చేరే పాపుల సంఖ్య తగ్గిపోతుందన్న ఆందోళనతో– వ్రతభంగం చేసి రమ్మని యముడు రంభను పంపాడు.ఆమె మోహిని రూపంలో వెళ్లి రుక్మాంగదుణ్ని ఆకర్షించింది. అదే పుణ్యదినాన అతణ్ని కోరిన రంభను, మరేదైనా అడగమన్నాడు రుక్మాంగదుడు. 'నీ పుత్రుణ్ని వధించు' అని రంభ పరీక్షపెడితే, అందుకు సిద్ధపడ్డాడట. విష్ణువు ప్రత్యక్షమై, రుక్మాంగదుడి వ్రతదీక్షను ప్రశంసించి, మోక్షం ప్రసాదించాడని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇలా పురాణ పురుషులు, స్త్రీలు ఎందరో ఏకాదశి వ్రతాన్ని ఆచరించి మహోద్భుతమైన ఫలితాలు పొందారని పురాణాలు చెబుతున్నారు. ఈ వర్షరుతువు ఆరంభంలో, సరిపడని ఆహారాన్ని త్యజించి ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలన్నదీ పండుగ సంకేతమే.తెలుగువారి తొలి పండుగగానూ గుర్తింపు పొందిన తొలి ఏకాదశి రోజున ఇలా చేస్తే జన్మ జన్మల పాపం పోతుందని నమ్మకం.

# జులై 9న కార్మిక, కర్షక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం




**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 05 జులై ( ప్రజా జ్యోతి):** జులై 9న కార్మిక, కర్షకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మె విజయవంతం చేద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమలగిద్ద గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్ పిలుపునిచ్చారు .శనివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలుగా కార్మికులపై రైతులపై సామాన్య ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నదని విమర్శించారు .స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నిటిని సవరించి యజమానులకు అనుకూలంగా నాలుగు కార్మికోడ్లు తీసుకొచ్చారని నాలుగు కార్మిక కోడ్లు అమలు అయితే కార్మికులు కట్టు బానిసత్వంలోకి నెట్టేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికులకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తున్నారని విమర్శించారు. ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 పని దినాలు కల్పించి , రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు స్వామినాథుని సిఫారసులు అమలు చేయాలని గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతును వ్యవసాయని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పద్ధతికి నిరసనగా దేశవ్యాప్తంగా జూలై 9 కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయుననున్నానని తెలిపారు .అందులో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కార్మికులు కర్షకులు ఐక్యంగా నిరసన ర్యాలీలలో సభలలో పాల్గొనాలని కార్మిక కర్షక వ్యతిరేక విధానాల పైన నిరసన వ్యక్తం చేయాలని వారు పిలుపునిచ్చారు

# బోనస్ నగదును రైతు అకౌంట్లో తక్షణమే జమచేయాలి

– మాజీ ఎంపీటీసీ జి బలరాం రెడ్డి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 05 (ప్రజా జ్యోతి):** గత యాసంగి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులను జమ చేయలేదని, తక్షణమే రైతుల ఖాతాల్లో నగదును జమ చేయాలని బిజెపి నాయకులు,మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. రైతులకు మూడు విడతల రైతు భరోసాను ఎగ్గొట్టిన ప్రభుత్వం రైతులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రైతుల ఖాతాల్లో ఒక విడత రైతు భరోసాను జమచేసి కంటి తుడుపు చర్యలకు దిగిందన్నారు. రైతు భరోసాతో ప్రలోభ పెట్టి రుణమాఫీ, వడ్ల బోనస్, యూరియా కొరత వంటి అంశాలను విస్మరించిందన్నారు. తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీని చేయడంతో పాటు రైతులకు అవసరమైన యూరియాను పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) పాత్ర ఎంతో కీలకం

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, జులై 05 (ప్రజా జ్యోతి):** ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల(బీఎల్వో) పాత్ర ఎంతో కీలకమని, బిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బిఎల్ఓలకు జులై 3వ తేదీ నుండి జులై 10వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బిఎల్ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల(బిఎల్ఓ) పాత్ర ఎంతో కీలకమని, బిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క బిఎల్ఓ తమ వద్ద ఎలక్టరల్ రోల్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని కోట్లలో డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉంటే తొలగించాలని, అదేవిధంగా కొత్త ఓటర్లను ఫామ్ 6 ద్వారా ఎన్రోల్ చేయాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు చనిపోతే వారి ఓట్లను కూడా గుర్తించి తొలగించాలని సూచించారు. ఎవరైనా ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకుంటే, వారికి గతంలో ఎక్కడైనా ఓటు ఉంటే ఫాం 6 అనుమతించవద్దని చెప్పారు. ఓటర్ అప్లికేషన్లను స్వతహాగా ఆన్లైన్ చేసే ప్రక్రియను బిఎల్ఓ నేర్చుకోవాలన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ బిఎల్ఓ లకు వివరించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, శిక్షణ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జులై 05 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతికి సంబంధించి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు రావడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియ జేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక పొందడానికి అవగాహన కల్పించాలన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించే విషయంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మైనింగ్ శాఖ సూచించారు. సమావేశంలో హౌసింగ్ అధికారులు విఠోబా, ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్వలో ఘనంగా మొహరం ఉత్సవాలు





**నర్వ జులై 5 ( ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో వారం రోజుల పాటు %శ్రీ%కులమతాలకతీతంగామతసామరస్యాల భేదం లేకుండా కొనసాగుతున్న మొహరం ఉత్సవాలు శనివారం తెల్లవారుజామున రాత్రి సవారీ ఉత్సవాలు జరిగాయి, ఈ సందర్భంగా హుస్సేన్ సాబ్ పీరును ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ ఉత్సవాలను నిర్వహించారు, భక్తులు పేరును దర్శించుకుని బిందెలతో నీళ్లను ధార పోసి దర్శించుకున్నారు, సోమవారం సాయంత్రానికి పగలు సవారి అంగరంగ వైభవంగా జరుపుకొని ముగియనున్నారని నిర్వాహకులు తెలిపారు.

## హనుమాన్ స్మరణతో మార్మోగిన పెద్ద చింతరేవుల

**గద్వాల జూలై(ప్రజా జ్యోతి డివిజన్):** శ్రీ వ్యాస రాయలచే ప్రతిష్ఠితమై భక్తులను కనికరిస్తూ మహిమలు చూపుతున్న పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించు కున్నారు. ఆలయ అర్చకులు భీమసేన చారి ఆధ్వర్యంలో ఉదయం పవిత్ర కృష్ణానది జలాలతో స్వామివారికి అభిషేకం అనంతరం పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల భక్తులతో దేవాలయం కిటకిటలాడింది.



## ఎమ్మెల్యేను సన్మానించిన వ్యాపారస్తులు

**దేవరకద్ర జులై 5 ప్రజా జ్యోతి** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిని శనివారము హైదరాబాదులో తన నివాస గృహంలో స్థానిక ఈశ్వర వీరప్పయ స్వామి దుకాణాలకు సంబంధించి వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. వ్యాపారస్తులకు తాను అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, జవహర్, రాంపండు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కన్నయ్య ఆనందు అరుణ్ నరేష్ తదితర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదంగా చేద్దాం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పెరు నరసింహ





**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 05:** భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కై జరిగే ఈనెల 9 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మిక వర్గానికి ప్రజలకు పిలుపునిచ్చారు. సమ్మె ను జయప్రదం చేయాలని శనివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్,గంజిపేట, చింతలపేట, గోదాం హమాలీలు వ్యవసాయ మార్కెట్ హమాలీలతో కరపత్రాన్ని విడుదల చేశారు. నరసింహ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని,8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ,చివరికి కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. యాజమాన్యాలతో బేరసారాలు ఆడే అనే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహిత చట్టం ద్వారా నాన్ బేయిలబుల్ కేసులుగా మార్చడం,పని స్థలాల వద్ద గేటు మీటింగ్లో కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు.చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించాలని తెలిపారు.కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని,జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ,సివిల్ సప్లై యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శివ, హమాలీ సంఘం అధ్యక్షులు రంగన్న, కార్మికులు రాముడు,రాజు, గోపాల్, శ్రీహరి, రామకృష్ణ, కళ్యాణ్, రామాంజనేయులు, సింగోటం, చిన్నా, నరేష్, హనుమన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేవుని నగలకు దిక్కెవరు?

కొనసాగుతున్న వీరన్న నగల లెక్కింపు



**భీమదేవరపల్లి, జూలై 5 (ప్రజాజ్యోతి) :** గత రెండు రోజులుగా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం కు సంబంధించిన వెండి బంగారు ఆభరణాలను అధికారులు లెక్కించడం పూర్తి కావడం లేదు. స్వామి వారి నగరలో ఎలాంటి భద్రత లేకుండా చేయడం విడ్డూరంగా ఉందని భక్తులు అనుకుంటున్నారు. శనివారం మండలం లోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారి బంగారు వెండి ఆభరణాల లెక్కింపులో భాగంగా గతంలో పనిచేసిన కార్య నిర్వాహణాధికారిణి సులోచన దేవాలయ రాష్ట్ర బంగారు వెండి తనిఖీల అధికారిని అంజనీ దేవి సమక్షంలో ప్రస్తుత కార్యనిర్వాణాధికారి కిషన్ రావు దేవాదాయ శాఖ అధికారులు ఆదేశానుసారం బంగారు వెండి ఆభరణాలను లెక్కింపులు కొనసాగిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా దేవాలయంకు సంబంధించిన వెండి బంగారు ఆభరణాలను కార్యనిర్వాణాధికారిని సులోచన తరువాత పనిచేసిన కార్యనిర్వాహణాధికారులకు చార్జీలు అప్పగించకపోవడంతో ఈవో కిషన్ రావు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా రాష్ట్ర దేవాదాయ శాఖ జువెలరీ వెరిఫికేషన్ అధికారిని అంజనీదేవి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్, దేవాదాయ శాఖ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత ఆధ్వర్యంలో గత కార్య నిర్వాహక అధికారిని సులోచన తోపాటు, వి వెంకన్న, రజిని కుమారి, మారుతి, ప్రస్తుత కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు గత రెండు రోజులుగా ఆభరణాలను లెక్కించుట కొనసాగిస్తున్నారు. వీరభద్ర స్వామికి భక్తులు ఎంతో నమ్మకంతో తమ మొక్కలను చెల్లించుకునేందుకు వస్తూరూపేనా స్వామివారికి ఆభరణాలను చేయించేవారు. అలాంటిది గత కొద్ది సంవత్సరాలుగా బ్యాంకు లాకర్లో స్వామివారి ఆభరణాలను పెట్టామని అధికారులు తెలుపుతున్నారు. ఇట్టి వస్తువులలో ఎన్ని మాయమైనాయి, ఎన్ని ఉన్నాయనేది ఎవరికి అంత చిక్కడం లేదని దీనిపై స్థానిక భక్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో భక్తులకు అధికారులపై నమ్మకం లేకుండా పోతుందని పలువురు చర్చించు కుంటున్నారు. ఇకనైనా స్వామివారి ఆభరణాలపై ఉన్నతాధికారులు స్పందించి స్వామివారి నగలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉన్న అర్చకులకే పనిలేదు కొత్త అర్చకులు అవసరమా?

**భీమదేవరపల్లి, జూలై 5 (ప్రజాజ్యోతి) :** ఉన్న అర్చకులకే పనిలేదు కొత్త పోస్టులు పెట్టడం అవసరమా అని భక్తులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులను స్థానికులు కోరుతున్నారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రస్తుతం కాంట్రాక్టు సిబ్బందితో కలిపి,11 మంది అర్చకులు, 12 మంది సిబ్బంది, ఇద్దరు డోలు సన్నాయిలుగా పనిచేస్తు న్నారు. మళ్లీ నూతనంగా ఒక అర్చకుని నియమించడం కాకుండా ఇంకా మూడు పోస్టులు రానున్నట్లు విశ్వస నీయ సమాచారం. దేవాలయంలో పనిచేయుటకు నియామకాలకు వయసుతో నిమిత్తం లేదా అని చర్చించుకుం టున్నారు. కానీ



శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి వారు



దేవాలయంలో పనిచేయడానికి ఇంత మంది అవసరమా అని భక్తులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా దేవాలయ అర్చకులు ఒకే కుటుంబానికి అనగా తండ్రి, కొడుకులు, అల్లుళ్ళు, మనుమలు ఇలా ఎవరికి సంబంధించిన వారి వ్యక్తులే అందరూ ఉండడం విడ్డూరంగా ఉందని భక్తులు అనుకుంటున్నారు. ఎవరికి సంబంధించిన వ్యక్తులు వారి కుటుంబ సభ్యులను నియమించుకోవడం దేవాలయంలో పరిపాటి అయిందని అనుకుంటున్నారు. గతం దేవాల యంలో వంశపారం పర్యం అర్చకులు ఉన్నంతకాలం ఇదే పద్ధతి కొనసాగింది ప్రస్తుతం కూడా వంశపారంపర్యం తొలగించిన ఉద్యోగాలు చేస్తున్న కూడా వంశపారం పర్యం కొనసాగుతుం దని అంటున్నారు. ఇలా ఉద్యోగు లను నియమించడం వెనుక ఆంతర్యం ఏమిటని అను కుంటున్నారు. ఇలాంటి వ్యవస్థ అధికారులకు కనిపించడం లేదా. ఉన్నతాధికారులు స్పందించి వీరభద్ర స్వామికి సరియైన న్యాయం చేయాలని భక్తులు కోరుతున్నారు.

# తెలంగాణలో యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ వివక్షనే..

జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్



**సంగెం(గీసుగొండ), జూలై 05 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం నుండి యూరియా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన యూరియా మూడు నెలలకు గాను కేంద్రం 5 లక్షల టన్నుల యూరియా కేటాయించగా అందులో కేవలం 3 లక్షల టన్నులు మాత్రమే ఇచ్చారని,తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు బీసీ నేత సాయిలి ప్రభాకర్ అన్నారు. యూరియా ఎరువులు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనివి అని,ఇప్పటికైనా బిజెపి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డిలు రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్రంతో మాట్లాడి రాష్ట్రంపై వివక్ష వీడి రైతులకు సరిపడా యూరియా అందించాలని లేని పక్షంలో ప్రజా రైతు అగ్రహానికి గురి కవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎరువుల కొరత కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏర్పడిందని,దీన్ని రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కానీ ప్రజలు ఎవరు నమ్మరని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి పలుసార్లు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండబడిన బిజెపి ఎంపీలకు పలుసార్లు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.బిజెపి ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని అనడం సరైనది కాదని మీ ప్రభుత్వ తప్పిదాన్ని ఇతర పార్టీల మీద రుద్దడం సరైనది కాదన్నారు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఉండబడే కేంద్ర మంత్రులు బిజెపికి సంబంధించిన ఎంపీలు అందరూ కేంద్రంతో మాట్లాడి రైతులకు సరిపడా ఎరువులను అందించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# చినుకు పడితే చిత్తడే..మరమ్మతులకు నోచుకోని రోడ్లు..!



- మండలం నుండి చింతలపల్లి వైపు వెళ్లే రోడ్డు(బ్రిడ్జ్)పై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోవాల్సిందే..
- రోడ్లపై ఏర్పడ్డ గోతులను పూడ్చి మారమత్తులు చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకుంటున్న మండల ప్రజలు



**సంగెం, జూలై 05 (ప్రజాజ్యోతి) :** మండలం నుండి చింతలపల్లి వైపు వెళ్లే బ్రిడ్జీ వద్ద రోడ్డు గుంతలమయం అయ్యాయి.ఈ దారి గుండా అన్ని గ్రామాల ప్రజలు వచ్చి వెళ్తుంటారు.గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం గుంతలమయం అయ్యింది. ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లన్నీ మరమ్మత్తులు చేసే విధంగా చూడాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. గత 15 సంవత్సరాల క్రితం రోడ్డు వేశారు. ఇంత వరకు మరమ్మతులు చేసిన పాపాన పోలేదని మండల ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు గోతుల్లోని నీళ్లు మళ్లించకపోవటం, గోతులను తాత్కాలికంగానైనా పూడ్చకపోవటంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. టెక్స్టైల్ పార్క్ నుంచి వచ్చే కూలీలు మండల కేంద్రానికి నిత్యావసర వస్తువులు కొనుక్కోవటానికి కూడా వీలులేని పరిస్థితి ఉందని అంటున్నారు.

ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారికి కనీస మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వృద్ధాశ్రమంలో కీ.శే.రిషినంద్ 32వ జయంతి



**వరంగల్ సిటీ, జూలై 5 (ప్రజాజ్యోతి) :** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన కొల్లూరి రిషినంద్ 32 జయంతిని శనివారం రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ కరీమాబాద్ లో గల కన్నతల్లి ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి నిత్యావసరాల కొరకు రూ. 3000 లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రిషినంద్ ట్రస్ట్ చైర్మన్ యోగానంద్ మాట్లాడుతూ కన్నతల్లి ఫౌండేషన్ వాళ్ళు పేద వృద్ధుల కోసం చేస్తున్న సేవలు నచ్చాయని ఫౌండేషన్ కి తమ వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి యోగానంద్ స్వరూప, తుషిత్ నందన్, జోషిక నంద్ తో పాటు డాక్టర్ శివకుమార్, రచన శ్రీ, కత్తి ఎల్లా గౌడ్, మాచర్ల దీన్ దయాల్, చిన్నారావు, మంద బాబురావు, పోలేపాక జనార్ధన్, లింగమూర్తి, సుదర్శన్, కొండమీది రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




**వరంగల్ సిటీ, జూలై 5(ప్రజాజ్యోతి):** నగరంలోని వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటి వారిచే విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డీ.ఎల్.ఎస్ సురేష్ విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగిస్తూ ర్యాగింగ్ గురించి అనేక విషయాలు తెలిపారు. ర్యాగింగ్ చేసిన వారిని కోర్టు ఏవిధంగా శిక్షిస్తుందో ర్యాగింగ్ కి గురియైన వ్యక్తి ఎవరిని సంప్రదించాలో అవగాహన కలిగిస్తూ బాధితులు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వి.రాధిక, వైస్ ప్రిన్సిపల్ స్రవంతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుడా వైస్ చైర్మన్‌గా చాహత్ బాజ్ పాయ్

– శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు, సిబ్బంది



**వరంగల్ సిటీ, జూలై 5(ప్రజాజ్యోతి):** కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్‌గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండలోని కుడా కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. బల్దియా కమిషనర్‌గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కుడా అధికారులు, సిబ్బంది వైస్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ



**టేకుమట్ల జులై 05 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి కొలిపాక దాసు, అలాగే మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య తల్లి అమృతమ్మ ఇటీవల మరణించి న్నారు. శనివారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి.అనంతరం రాఘవపూర్ గ్రామానికి చెందిన అక్షిత్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిఆర్ఎస్ మండల కార్మికశాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్, ఆది రఘు, మాజీ సర్పంచ్‌లు తోడేటి రవీందర్, నేరెళ్ల చేరాలు, శ్రీనివాస్, పైడిపల్లి సతీష్, ఉద్దమారి మహేష్, సారయ్య, రాజిరెడ్డి, ఉమేందర్, ఉప సర్పంచ్ నవీన్,పాల శంకర్, ప్రభాకర్ రావు, గట్టు రవి,నిమ్మల స్వామి, చరణ్, లింగారెడ్డి, సమ్మయ్య, రజినీకాంత్, తదితరులు పాలుగోన్నారు.

## ఐఐఐ టి బాసరకి ఎంపికైన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థి



**భీమదేవరపల్లి, జూలై 5 (ప్రజాజ్యోతి) :** ఐఐఐటీకి ఎంపికైన భీమదేవరపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి. మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినీ దొండ అక్షయ ఐఐటి బాసరకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన దొండ అక్షయ పదవ తరగతిలో మండలం లోను అత్యధికంగా 556 మార్కులు సాధించడం జరిగింది. (ఆర్‌జియుకెటి) రాజీవ్ గాంధీ యూనివర్సిటీ నాలెడ్జ్ సైన్స్, ద్వారా ఐఐఐటి ఎంపికలో భాగంగా మహబూబనగర్ క్యాంపస్ లో ప్రవేశం పొందడం హర్షనీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, చైర్మన్, అధ్యాపక బృందం దొండ అక్షయను అభినందించారు.

## వరుసగా ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

– బయటపడుతున్న ఫర్టిలైజర్ డీలర్ల బాగోతాలు



**శాయంపేట జూలై 5 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపుల్లో వరుసగా ఏవో గంగాజమున పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుంది.దీంతో ఫర్టిలైజర్ షాపుల్లో కాలం చెల్లిన మందులు, బిల్లు లేకుండా ఎరువులు విక్రయిస్తున్న డీలర్ల నిజస్వరూపాలు బట్టబయలవుతున్నాయి, శనివారం ఏవో గంగా జమున ఎస్సై పరమేశ్వర్ వారి సిబ్బందితో కలిసి శాయంపేట గ్రామంలో ఉన్న భాస్కర ఫెర్టిలైజర్స్ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేయగా, అక్కడ ఎటువంటి బిల్లులు లేకుండా ఎరువులు విక్రయిస్తున్న విషయం బయటపడింది. అదేవిధంగా ఇఫ్కో కంపెనీకి సంబంధించిన అర లీటర్ కెపాసిటీ గల నానో డీఏపీ 60 బాటిళ్ల, అర లీటర్ కెపాసిటీ గల నానో యూరియా 5 బాటిళ్లు ఇన్వాయిస్ లేకుండా నిల్వ ఉంచబడిన వాటిని సీజ్ చేశామన్నారు. దీనికి సంబంధించి ఎరువుల నియంత్రణ చట్టాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే, గతంలో విక్రయించిన నానో యూరియాకు రైతులకు ఎటువంటి రసీదులు ఇవ్వకుండానే విక్రయించినట్లు గుర్తించారు. స్టాక్ వివరాలను రిజిస్టర్లో నమోదు చేయకపోవడం, ఎరువులకు ధరల పట్టిక ప్రదర్శించకపోవడం ఈ తనిఖీలో వెలుగుచూశాయి అన్నారు. ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల తుది నిర్ణయంగా ఇట్టి స్టాక్‌ను సీజ్ చేయడం జరిగింది అన్నారు. కేస్ ఫైల్ చేసి, అదనపు కలెక్టర్ గారి కోర్టులో సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

## డివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

– ములుగు అంబేద్కర్ సెంటర్ వద్ద డివైఎఫ్ఐ నాయకుల నిరసన




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని హైదరాబాద్ రాష్ట్ర సచివాలయంను ముట్టడించించిన డివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ తెలిపారు.యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చే ముందు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే యువకులను అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సమంజసం కాదని అదేవిధంగా అన్ని ప్రభుత్వ రంగాలలో ఉన్నటువంటి ఖాళీలను జూన్ రెండు లోపు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి డిసెంబర్ 31లోగా ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారని అన్నారు.నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని చెప్పి ఇప్పుడు యువతకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో యువత కచ్చితంగా బుద్ధి చెబుతారని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కడం సరికాదని ప్రశ్నించడం లేకపోతే అభివృద్ధి ఆగుతుందని,ఇది తెలియకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చింతరాజు,మండల కమిటీ సభ్యులు కోడెపాక చంటి, బల్గూరి హరీష్,మందపల్లి భరత్,రాజు,కన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధికి డ్రైవర్లు సహకరించాలి

తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి



**తొర్రూరు, జులై 5 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి డ్రైవర్ వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించి అత్యధిక కెఎంపియల్ తీసుకొచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి కోరారు. శనివారం తొర్రూరు డిపోలో అత్యధిక కెఎంపిఎల్ తెచ్చిన డ్రైవర్లకు ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్ డి.రాంచంద్ అత్యధిక కెఎంపిఎల్ తెచ్చి మొదటి స్థానం,డ్రైవర్ వి. నర్సయ్య రెండవ స్థానంలో నిలిచారని తెలిపారు.డిపో అభివృద్ధికి ప్రతి డ్రైవర్ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్,ఎంసి గోపాల్ రెడ్డి,డిపో ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు.

## జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మోహన్ లాల్‌ను కలిసిన బంజారా ఉద్యోగులు



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ములుగు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ గా ఇటీవల నియమితులైన డాక్టర్ బానోత్ మోహన్ లాల్‌ను ఆసుపత్రిలో పని చేస్తున్న బంజారా ఉద్యోగులు,సిబ్బంది శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు ఆయనను శాలువాతో సన్మానించారు.ములుగు జనరల్ ఆసుపత్రి అభివృద్ధి దిశగా ఆయన నాయకత్వంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నారాయణ సింగ్ నాయక్,జగ్గు నాయక్, పోరిక కిరణ్ కుమార్,వేణు భాస్కర్,నవీన్,స్వరూప, బాలు,సర్దార్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాలు...

– పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టికాలు వేయించుకోవాలి

– పశువైద్యాధికారి డాక్టర్ వల్లె రాజు యాదవ్

**సంగెం, జూలై 05, (ప్రజాజ్యోతి):** పెంపుడు కుక్కలకు వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నామని ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు యాదవ్ అన్నారు.ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పశువైద్యశాల నందు ఉచిత రేబిస్ వ్యాధి టీకాలు వేస్తున్నామని పెంపుడు కుక్కలను ప్రజలు వీధిగా తీసుకొని వచ్చి టీకా వేయించుకోవాలని తెలిపారు.ప్రపంచ జోనోసిస్ దినోత్సవంలో భాగంగా జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల పై అవగాహన కల్పిస్తున్నామని అందులో అతి ప్రమాదకరమైన వ్యాధి రేబిస్ వ్యాధి అని అన్నారు.రేబిస్ వ్యాధి వచ్చినట్లయితే చికిత్స లేదని అటువంటి వ్యాధుల పట్ల అప్రమత్తతను పెంచడమే కాకుండా నివారణంగా పెంపుడు కుక్కలకు వ్యాధి సోకకుండా రెబిస్ టీకాలు వేయించుకోవాలని మండల ప్రజలకు సూచించారు.



# యూరియా అమ్మొద్దని దుకాణ యజమానుల తీర్మానం

మునగాల, జులై 05 (ప్రజా జ్యోతి):
మునగాల మండలంలోని ప్రైవేటు పురుగుమందుల దుకాణ యజమానులు యూరియా అమ్మ వద్దని శుక్రవారం తీర్మానం చేసి



నిర్ణయం తీసుకున్నారు. యూరియా బస్తా ఒకటి దుకాణానికి చేరేలోపు ఎగుమతి దిగుమతి మరియు లారీ కిరాయితో కలిపి 300 రూపాయల ఖర్చు వస్తుందని ఎమ్మార్పీ తెరకు అమ్మితే నష్టం జరుగుతుంది కావున ఉన్న స్టాకు వరకు ఈనెల 14 వరకు అమ్ముకోవాలని నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం పంటకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో దుకాణదారులు ఇలా ప్రకటించడం రైతులలో ఆందోళన కలిగిస్తున్నది.

**రైతులు అధైర్య పడొద్దు:**
**మండల వ్యవసాయ అధికారి బుంగరాజు**

మండలంలోని రైతులు ఎవరు అధైర్య పడద్దని, రైతులకు కావలసిన యూరియాను మండలంలోని అన్ని సహకార సొసైటీలలో అందుబాటులో ఉంచామని ఆయన అన్నారు.

# సారూ.. మీరు బాగుండాలి

**కేసీఆర్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజ నిర్వహించిన బిఆర్ఎస్ నేతలు**

తుంగతుర్తి, జులై 5(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రం లోకి



రావాలని శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాడు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు చేశారని అన్నారు.కాంగ్రెస్ సర్కారు అచ్చినంక ఏది కూడా సక్కగా ఇచ్చింది లేదు..కేసీఆర్ సార్ పాలననే బాగుండే..' అంటూ నాటి కెసిఆర్ పాలనను గుర్తు చేసుకున్నారు.ఈ పూజ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,మండల నాయకులు మల్యాల రాములు,గోపగాని రమేష్,లాకావత్ దశరద, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న,నల్లబెల్లి వెంకన్న,బొంకూరి మల్లేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఏఐఏ మైక్రో లైఫ్ ఇన్సూరెన్స్ పేదలకు వరం

**-బ్రాంచ్ మేనేజర్ పోలిశెట్టి సైదులు**

హుజూర్ నగర్, జూలై 05(ప్రజాజ్యోతి):
టాటా ఏఐఏ మైక్రో లైఫ్ ఇన్సూరెన్స్ పేదలకు వరమని బ్రాంచ్ మేనేజర్ పోలిశెట్టి సైదులు అన్నారు. మండల పరిధిలోని అమరవరం గ్రామానికి



చెందిన పత్తిపాటి రోశయ్య కోదాడ బ్రాంచ్ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నందు 2 లక్షల రూపాయలు పాలసీ తీసుకున్నాడు.తాను ఇటీవల మరణించడం తో నామిని అయిన తన భార్యకు 2 లక్షల రూపాయల చెక్కును బ్రాంచ్ మేనేజర్ పోలిశెట్టి సైదులు అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ టాటా ఏఐఏ మైక్రో లైఫ్ ఇన్సూరెన్స్ పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇన్సూరెన్స్ పాలసీలను అందిస్తుందని అన్నారు.తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఇన్సూరెన్స్ లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నందున ప్రతి ఒక్కరు పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏజెంట్ కొల్లూరు సంధ్య, ఉమారాణి,శాంత కుమారి, సైదమ్మ, రామ నర్సమ్మ, శ్రావణి, కావ్య, సూరపల్లి ఉప్పలయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేబీస్ రాకుండా కుక్కలకు టీకాలు వేయించాలి

**నేడు శునకాలకు ఉచితంగా వేయనున్న యాంటీ రేబిస్ టీకాలు**

తుంగతుర్తి, జులై 5,(ప్రజా జ్యోతి):



జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే భయంకరమైన వ్యాధులు రాకుండా ఉండేందుకు వాటికి టీకాలు వేయించాలని వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్ సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి ప్రాంతీయ పశువైద్యశాలలో నేడు పెంపుడు శోనకలకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...కుక్కల ద్వారా వ్యాప్తి చెందే అతి భయంకర వ్యాధి రేబీస్ అని తెలిపారు. యాంటీ రేబీస్ టీకాను కోర్సు ప్రకారం కుక్కలకు వేయించాలని చెప్పారు. టీకాల కార్యక్రమం ఉదయం పది గంటలకు మొదలై పన్నెండు గంటలకు ముగుస్తుందని, ఈ అవకాశాన్ని శునకాల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**రైతులకు సేవలందించడంలో పిఎసిఎస్ లది ముఖ్యపాత్ర**

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**

**తుంగతుర్తిలో ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు**

తుంగతుర్తి, జూలై 5,(ప్రజా జ్యోతి):
సహకార సంఘాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి పిఎసిఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రైతులు, సంఘ సభ్యుల శ్రేయస్సు కోసం సొసైటీ లు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగిల్ విండో లను బలోపేతం చేసి రైతులకు మేలు చేకూర్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో అనేకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్నట్లు



వివరించారు. రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పిఎసిఎస్ లదే ముఖ్యపాత్ర అని అన్నారు.రైతులు ఆర్థికంగా చితికి పోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మోడేమ్ శ్రీలత, సొసైటీ డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు,మజీదు, బిక్షం రెడ్డి, రామనరసమ్మ, ఇదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి సొసైటీ ఇన్చార్జి కార్యదర్శి యాదగిరి, మహేష్,ఉమేష్, సొసైటీ రిటైర్డ్ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత,గిరిజనవిద్యార్థులను అవమానపరిచిన ఆల్ఫా

**మాల విద్యార్థి సంఘం తీవ్రంగా ఆగ్రహం**

**ఆయనపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**విద్యార్థులకు వెంటనే బుక్స్ యూనిఫామ్ షూస్ ఇవ్వాలని డిమాండ్**

**మాల విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకన్న**

నల్గొండ జులై 4(ప్రజా జ్యోతి):
దళిత, గిరిజన విద్యార్థులను అవమానపరిచిన ఆల్ఫా స్కూల్ కరస్పాండెంట్ బాధని నరసింహా గౌడ్ పై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని చింతపల్లి వెంకన్న మాల విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా నలగొండ పట్టణంలోని ఆల్ఫా స్కూల్లో చదువుతున్న దళిత గిరిజన విద్యార్థులకు పుస్తకాలు షూస్ ఇవ్వకుండా వారికి ప్రత్యేక తరగతి కేటాయించి



అవమానపరచడాన్ని మాల విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండిస్తుంది ఆయనపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు బెస్ట్ అవైలబుల్ పథకం రాష్ట్రం మొత్తం కొనసాగుతుందని ప్రభుత్వం పరంగా పాఠశాలల వారికి రావలసిన ఫీజు బకాయిలను సాకుగా చూపి ఈ పథకాన్ని నిర్వర్యం చేయాలని ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు చూస్తున్నాయని అది మంచి పద్ధతి కాదని అన్నారు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి పథకాన్ని నిర్వర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న ఆల్ఫా స్కూల్ యజమాని బాధని నరసింహ గౌడ్ పై పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు దళిత గిరిజన విద్యార్థులకు సమాన విద్యను అందించకుండా ప్రభుత్వ అధికారులు వచ్చి అడిగినప్పుడు మాత్రం ఆయన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని మభ్యపెడుతూ విద్యార్థులను అవమానపరుస్తూ వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తూ వేధిస్తూ వారి తల్లిదండ్రులను కూడా అవహేళనగా చులకనగా మాట్లాడి మీరు ఇక్కడ ఎక్కువ చేస్తే ఈ పిల్లలకు టి సి లు ఇస్తామని బెదిరిస్తున్నాడు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తు ఇబ్బందులకు గురి చేస్తున్న నల్లగొండ పట్టణ కేంద్రం రామగిరిలో గల ఆల్ఫా స్కూల్ యజమాని బాధని నరసింహ గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆయన మీద అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాల విద్యార్థి సంఘం తరపున కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం

నల్గొండ, జూలై 4(ప్రజాజ్యోతి):
నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మండలాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కట్టంగురు మండల అధ్యక్షుడు గా కత్తుల వెంకన్న ఉపాధ్యక్షునిగా గద్దపాటి





యాదయ్య అలాగే గట్టుప్పల్ మండల అధ్యక్షునిగా భీమనపల్లి లింగస్వామి లను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకొని కత్తుల వెంకన్నకు, గద్దపాటి యాదయ్యకు భీమనపల్లి లింగయ్యకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కత్తుల వెంకన్న, భీమనపల్లి లింగయ్య లు మాట్లాడుతూ.. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి,జిల్లా జనరల్ సెక్రెటరీలు బోగరి రామకృష్ణ, చిరుమర్తి ఉపేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం అడుగులు వేస్తూ పార్టీని బలోపేతనికి కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోయపర్తి లింగయ్య పందుల లక్ష్మణ్, అల్లుడు శీను ఎంకన్న మమత తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సెల్ నాయకుడు మృతి

నడిగూడెం, జులై 5, ప్రజాజ్యోతి:



నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు తిప్పి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (80)గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూ త్కూరు వెంకటరెడ్డి , ఉపాధ్యక్షులు అలవాల రామారావు,సింగల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్న కోటిరెడ్డి , మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహారావు,ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ సీఈవో ఏసయ్య, మాజీ ఎంపీపీ నేలమరీ వెంకటమ్మ,సోషల్ మీడియా కన్వీనర్ వెంకన్న, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఆయన మృతికి సంతాపం తెలిపి నివాళు లర్పించారు.

### ప్రతిభ పురస్కారాలు అందించనున్న ఎమ్మెల్యే

చండూరు/ మునుగోడు జులై 5 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు



ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును .ప్రభుత్వ బడుల్లో చదువుకు ప్రోత్సాహం కలిగించడానికి, ప్రభుత్వ పాఠశాల విద్య పై నమ్మకం పెంపొందించడానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పదవ తరగతి పరీక్షల్లో ఆయా పాఠశాలల్లో మొదటి స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం, నగదు బహుమతి తో పాటు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నేడు ఉదయం 11 గంటలకు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రోత్సాహాలు అందజేయనున్నారు. ఈ యొక్క పురస్కారాలు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**శీర్షిక:విలేకరి**

సమస్త మానవాళి మనుగడ కోసం
నీ ప్రాణాలను పన్నంగా పెట్టి ఉద్యోగం చేస్తున్న
వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను
పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!

దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి
ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను
కలంతో సమాజం ముందు వుంచుతు,
వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ
మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!

అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు
ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగాఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ..



**రచన :**
**మంజుల పత్తిపాటి**
**మాజీ డైరెక్టర్**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .**
**యాదాద్రి భువనగిరి జిల్లా,**
**తెలంగాణ రాష్ట్రం.**
**చరవాణి 9347042218**

## సీనియర్ సివిల్ కోర్టు జడ్జి అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం

**– హాజరైన లీగల్ సెల్ సభ్యులు**

రామన్నపేట, జూలై 05 ప్రజా జ్యోతి:
జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూహాహావిద్య సంస్థలు,



ఆశ్రమాలు, టెక్ కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళిక బద్దంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.హా ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం,హా కురిమేటి యాదయ్య, కె.కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోరువెచ్చని నీరు, వేడి ఆహారం తీసుకోవాలి**

**తడి చెత్త లేకుండా చూసుకోవాలి**

**నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారి తరుణ్**

నాంపల్లి, జులై 05(ప్రజాజ్యోతి):



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారి తరుణ్ పేర్కొన్నారు. శనివారం ఆయన నాంపల్లిలో మాట్లాడుతూ వర్షాకాలంలో చల్లటి గాలులు వీస్తాయని, ఆ గాలులతో జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే దోమలను నిర్మూలించాలన్నారు. ముఖ్యంగా తడి చెత్త ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలకు ఆవాసంగా ఉండే నీటి నిల్వలు బకెట్లు, తొట్లల్లో నీటి నిల్వలు ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. గోరువెచ్చని నీరు, వేడి ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవన్నారు. వర్షాకాలం కావడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని వాటి బారిన పడకుండా సాయంత్రం కిటికీలు మూసివేయాలని,ఇళ్లలో మస్కిటో, దోమ తెరలను ఉపయోగించుకోవాలన్నారు. వైద్య బృందం గ్రామాలలో పర్యటిస్తారని ఎలాంటి వ్యాధులు ఉన్న పరీక్షించుకోవాలని అవసరమైతే వైద్యులని సంప్రదించాలని కోరారు.
పాల్గొనారు.



## తెలంగాణ రాష్ట్ర ఖో ఖో ప్రధాన కార్యదర్శిగా నాతి కృష్ణమూర్తి ఎన్నిక

## ఘనంగా సన్మానించిన ఎన్వైఎం సభ్యులు

ఆత్మకూర్ ఎం, జూలై 5(ప్రజా జ్యోతి):
ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (2025- 2029) కు కొత్తగా ఎన్నికై ఆఫీస్ బేరర్లుగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా తెలంగాణ రాష్ట్ర ఖో ఖో ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన నాతి కృష్ణమూర్తి వారు ఎన్నికైన సందర్భంగా శనివారం రోజున వారిని మరిదపూర్వకంగా కలిసి నేతాజీ యువజన మండలి తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,గడ్డం సతీష్ గౌడ్, క్రీడా కార్యదర్శి మధ నరేష్ లు

# లక్కంపల్లి ఆగ్రో ఫుడ్ పార్క్‌లో కనిపించని అభివృద్ధి

## – లీజు పేరుతో భూములను రైస్ మిల్లులకు అమ్ముతున్నారన్న ఆరోపణలు






(నిజామాబాద్/నందిపేట్) రైతులకు ఉపాధి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు మద్దతు కల్పించేందుకే నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం లక్కంపల్లిలో 2019 సెప్టెంబర్ 6న స్మార్ట్ ఆగ్రో మెగా ఫుడ్ పార్క్‌ను ఘనంగా ప్రారంభించారు. దాదాపు 110 కోట్లతో 78 ఎకరాల్లో ఈ ఫుడ్ పార్క్ ఏర్పాటయ్యింది.

ఇక్కడ రా మెటీరియల్ గోదాములు, కోల్డ్ స్టోరేజ్‌లు, టర్మరిక్ యూనిట్లు, ల్యాబ్స్, 24 గంటల విద్యుత్ సప్లైకి సబ్‌స్టేషన్ లాంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి.

అయితే ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం 371 ఎకరాల విలువైన భూములను లక్కంపల్లి, చుట్టుపక్కల రైతుల నుంచి కేవలం ₹1 లక్ష చొప్పున తీసుకుంది.

అప్పట్లో "ప్రతి కుటుంబానికి ఉద్యోగం, లక్ష మందికి పైగా రైతులకు లాభం, 15 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి" అని హామీలు ఇచ్చారు.

కానీ ఇప్పుడు 78 ఎకరాల్లో మాత్రమే అభివృద్ధి, మిగతా భూములు వృథాగా ఉన్నాయి.

ముఖ్యంగా మొదట మీట్ ఫామ్ యూనిట్ పెట్టారు కానీ అది సంవత్సరం తిరకముందే మూతపడింది. తర్వాత ప్రారంభించిన పసుపు యూనిట్లు కూడా ముందుకు సాగలేదు.

**పరిశ్రమల బదులు లీజు దందా?**

ప్రభుత్వం పరిశ్రమలు వస్తాయని చెప్పినా, ఇప్పుడు ఫుడ్ పార్క్ ఏర్పాటు చేసిన కంపెనీ లోపలి రోడ్లు వేసి, ఒక్కో ఎకరా ₹45-50 లక్షలకు 99 ఏళ్ల లీజుకు ఇస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

ఇటీవల కొన్ని రైస్ మిల్లులకు కూడా భూములు సబ్‌లీజ్ ఇచ్చారని స్థానికులు చెబుతున్నారు.

"ఇది పరిశ్రమల అభివృద్ధా? లేక రియల్ ఎస్టేట్ మోసమా?" అని రైతులు నిలదీస్తున్నారు.

**ప్రతి ఎన్నికలకూ అదే నాటకం**

ప్రతి ఎన్నికలప్పుడు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

"పరిశ్రమలు తెస్తాం, ఉపాధి ఇస్తాం" అంటూ ఓట్లు అడుగుతున్నారు.

కానీ గెలిచాక ఈ సెజ్ సమస్య ఎవరికీ గుర్తుకే రావడం లేదు.

**"ఇక మోసపోము!" %-% యువత హెచ్చరిక.**

"మా భూములు తీసుకున్నారు. ఉద్యోగాలివ్వాలన్న మాటలు మర్చిపోయారు. ఇక నాయకుల మాటలు వినం. ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నేతలు స్పందించకపోతే, గ్రామ యువతతో కలిసి పెద్ద ఉద్యమం చేస్తాం" అని ఒక నిరుద్యోగ యువకుడు స్పష్టంగా చెప్పాడు.

# బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే శ్రీ చైతన్య క్లాసులు

## – కళ్ళు మూసుకున్న విద్యాశాఖ – ఎస్ఎఫ్ఐ



నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 5 : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే సి బి ఎస్ ఈ పేరుతో క్లాసుల తరగతులను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో క్లాసులు జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం బాధాకరం అని అన్నారు. కార్పొరేట్ శ్రీ చైతన్య ప్రభుత్వ జీవోలను పట్టించుకోకుండా బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెట్టడం సరికాదని అన్నారు. వెంటనే శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు హెచ్చరించారు.

### ఆదర్శ కళాశాల వసతి గృహంలో

# నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

ధర్పల్లి,జూన్ 05(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోనీ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ బాలికల వసతి గృహంలో సరైన వసతులు లేక విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డైనింగ్ హాల్ లేక భోజనం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. రాత్రి సమయంలో కరెంటు సరపరా సరిగా లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. వసతి గృహంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో విద్యార్థినిల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. తక్షణమే సోలార్ విద్యుత్ గాని ఇన్వర్టర్ వ్యవస్థ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు బాగు చేయాలని తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శాంతకు, అలాగే ఎంపీడీవో బాలకృష్ణకు వినతి పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు అవుసుల రాము, రాహుల్, రవికాంత్, ప్రేమ్ కుమార్, భాను ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.




# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

## – రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య – ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి







నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూలై 5: ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల ప్రతినిధుల నుంచి ఎమ్మెల్యేకు వినతులు

## – సంఘాల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



రాజంపేట జూలై 5 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రానికి చెందిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు శనివారం కామారెడ్డి బీజేపీ శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం, పద్మశాలి సంఘం, గౌడ్ సంఘం, కాసం సంఘం, కోమటి సంఘం, రజక పెద్ద సంఘం, కురేలి పెద్ద సంఘం, మేకల సంఘం, రజక సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, పాశం సంఘం, ముస్లిం సంఘం, శివ మున్నూరు కాపు సంఘం, కాటిపాపల సంఘం, కట్లకుంట్ల సంఘం, మెత్తల వారి సంఘం, మాదిగ సంఘం, నాయిని బ్రాహ్మణ సంఘం, కుమ్మరి సంఘం ప్రతినిధులు తమ సంఘాలకు సంబంధించిన సమస్యలు, సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి అంశాలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించారు. సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతులను సమీక్షించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సంఘానికి అభివృద్ధి సాధనలో సమాన స్థానం ఉంటుందన్న విశ్వాసాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కుల సంఘాల సభ్యులు ఎమ్మెల్యే యొక్క సానుకూల స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వివిధ సామాజిక వర్గాల మధ్య సమన్వయం, సహకారం మరింత బలపడేందుకు ఈ సమావేశం ఉపకరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ


## – ఎస్సై అరుణ్ కుమార్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూలై 05 పెద్ద కొడప్గల్ మండలంలోని అంజనీ గేట్ జాతీయ రహదారి 161 పై శనివారం ఎస్సై అరుణ్ కుమార్ వాహనాలు తనిఖీ చేశారు.ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ.... ట్రాఫిక్ నిబంధన ఉల్లంగించి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే వాహనం సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్డుపై వాహనాల సంఖ్య పెరుగుతుందని, రద్దిగా ఉండే ప్రదేశాలలో, మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు,మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు.రోడ్డు పై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే వాహనాలుసీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే వహన దారులు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని అన్నారు.వాహనం నడపడం,సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి హెల్మెట్, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


### అంగన్వాడి చిన్నారులకు

# పలక బలపాలు పంపిణీ చేసిన వీరయ్య



బీర్కూర్ జులై 05 (ప్రజా జ్యోతి) శనివారం బీర్కూర్ గ్రామంలోని 6అంగన్వాడీ కేంద్రాలలో గల 120మంది చిన్నారులకు పలకలు, బలపాలు చాకలెట్స్ బీర్కూర్ గ్రామానికి చెందిన లయన్ వీరయ్య సేట్ తల్లి తండ్రుల జ్ఞాపకార్తంగా పంపిణి చేయడం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు సీతాలే రమేష్ డాక్టర్,జోన్ చైర్మన్ సంతోష్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ మేకల విట్టల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యామ రాములు, లయన్ కందుకుర్తి నా సంతోష్ సేట్ అంగన్వాడీ సూపరవైజర్ సుమలత మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# గంగోత్రి వరకు ద్విచక్రయాత్ర



(నందిపేట్) జులై 05 ప్రజా జ్యోతి నందిపేట్ గ్రామానికి చెందిన యువకులు ఎ. దేవీదాస్, చింత నవనీత్‌లు ద్విచక్రవాహనంపై విస్తృత తీర్థయాత్రకు పయనమయ్యారు. గత సోమవారం నందిపేట్ నుంచి బస్సోడా వరకు 630 కిలోమీటర్లు, రెండో రోజు బృందావన్ వరకు 625 కిలోమీటర్లు దూరం ప్రయాణించారు. మూడో రోజు బృందావన్‌లో శ్రీకృష్ణకు సంబంధించిన 6 ప్రధాన ఆలయాలు, 4 ధామ్‌లను దర్శించి, సాయంత్రం మోరాదాబాద్ చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు. నాల్గో రోజు హరిద్వార్‌లో గంగా హారతి, రిషికేశ్‌లో త్రివేణీ సంగమాన్ని దర్శించి రాత్రికి నౌగాన్ చేరారు.సోమవారం నుంచి శనివారం వరకు 340 కిలోమీటర్లు ప్రయాణించి గంగోత్రి చేరుకుని గది ఏర్పాటు చేసుకున్నారు. ఈ పుణ్యయాత్రలో ప్రతి రోజు ఒకసారే భోజనం, ఒకసారే తిఫిన్ తో సరిపెట్టుకుంటూ, ప్రతి దశలో కొత్త అనుభూతులను ఆస్వాదిస్తూ ఆత్మానందంగా ముందుకు సాగుతున్నారు.

### కమ్మర్‌పల్లి మండలంలో

# వన మహోత్సవం





కమ్మర్ పల్లి జులై 5,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలంలోని కోనాపూర్, ఇనాయత్ నగర్ గ్రామపంచాయతీలో వనమహోత్సవం సందర్భంగా శనివారం ఫిట్టింగ్ ప్రగతిని పరిశీలించడం జరిగిదాని ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు. అనంతరం కోనసముందర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి గృహాలు వేగవంతంగా నిర్మించుకొనుటకు కోరనైనది.

### ఎస్సీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మార్పీఎస్ నగర నాయకులు



నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూలై 5 నిజామాబాద్ నగరానికి విచ్చేసినటువంటి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నూ నిజామాబాద్ నగర నాయకులు మల్ల మారి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

### ఆర్‌జియుకెటి బాసర ట్రిపుల్ ఐటీకి

# ఎంపికైన తొర్లికొండ విద్యార్థులు





నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రజా జ్యోతి జూలై 5 ఆర్ జి యు కె టి బాసర ట్రిపుల్ ఐటీ వెలువడిన ఫలితాలలో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి అఖిల్ మరియు ఎస్ విగ్నేష్ మరియు ఇందులకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఇద్దరికీ ట్రిపుల్ ఐటీ బాసర కళాశాలకు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింతమంది విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు.

# త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన జోష్ణ

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని ఎంపిక తిర్మాన్ పల్లీ గ్రామానికి చెందిన వడ్ల జోష్ణ నిర్మల్ జిల్లాలోని బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయ్యారని గ్రామస్తులు వెల్లడించారు. ఈ మేరకు శని వారం విద్యార్థిని జోష్ణ తో పాటు కుటుంబీకులను అభినందించారు. ఇందల్వాయి మండలంలోని చిన్న గ్రామం నుండి త్రిబుల్ ఐటీ కి జోష్ణ ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు ప్రశంసించారు. కడు నిరుపేద ఆయన వడ్ల వెంకటేష్ కూతురు అయిన జోష్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అత్యుత్తమ మార్కులు పొంది నేడు బాసరలోని త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం తమ గ్రామానికి ఎంతో గర్వకారణం గా ఉందని ఆ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు నాయకులు అభినందించారు



# డ్రమ్ సీడర్ పద్ధతితో అధిక దిగుబడి

## – వ్యవసాయ అధికారి ఝాన్సీ



వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 5 డ్రమ్ సీడ్ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. శనివారం వెల్దుర్తి పట్టణంలో రైతు తోట నరసింహులు తో కలసి ఆధునిక డ్రమ్ సీడర్ పద్ధతితో వరి నాట్లు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాధారణంగా ఎకరం పొలంలో వరి నాట్లు వేయాలంటే 25 కిలోల విత్తనాలు నారు పోయాల్సి ఉంటుందని, నాట్ల కోసం పది మంది కూలీల వరకు అవసం ఉంటుందని, డ్రమ్ సీడర్ పద్ధతిలో నార్లు పెంచి, నాటు వేసే అవసరం ఉండదు. కాబట్టి నాటుకు అవసరమైన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చన్నారు. ఎకరం పొలానికి 8 నుంచి 10 కిలోల వరి విత్తనాలు మాత్రమే అవసర పడతాయన్నారు. ఈ పద్ధతిలో, నీటి వినియోగం తక్కువగా ఉంటుందని, విత్తనాలు నేరుగా నాటబడతాయి కాబట్టి, నీరు వృధా కాదు అన్నారు. డ్రమ్ సీడ్స్ పద్ధతి ద్వారా, సాధారణ పద్ధతి కంటే ఎక్కువ దిగుబడి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతుల పాల్గొన్నారు.

# అటవీ రెవిన్యూ భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి ) 05 జూలై : అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, జై చంద్రారెడ్డి, సంబంధిత తాసిల్దారులతో టెలికాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి ఫారెస్ట్ రెవెన్యూ భూ సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అటవీ భూములు, రెవెన్యూ భూములకు సంబంధించి అధికారులు జాయింట్ తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మండలాల వారీగా అసైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేసి, పూర్తి స్తాయిలో తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో, ఏడి సర్వే ల్యాండ్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవం

## – రైతుల అభివృద్ధి కోసమే సంఘం కృషి – చైర్మన్ నాగురి మనోహర్





కొల్చారం (ప్రజాజ్యోతి) జులై 05 : సహకార సంఘాల పురోగతిని వివరిస్తూ రైతుల్లో చైతన్యం కలిగించడం కోసం దినోత్సవం జరుపుకుంటామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగురి మనోహర్ స్పష్టం చేశారు. మండల కేంద్రం కొల్చారం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం చైర్మన్ నాగూర్ మనోహర్ ఆధ్వర్యంలో 103వ అంతర్జాతీయ వ్యవసాయ సహకార సంఘ దినోత్సవం పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగూరి మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై నెల మొదటి శనివారం దినోత్సవం జరుపుకుంటామన్నారు. సహకార సంఘాల ఏర్పాటుతో రైతులకు రుణ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. గ్రామ, మండల స్థాయిలో సంఘాల ఏర్పాటుతో వాటి పరిధిలోని బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాలాట అశోక్ గౌడ్, చింతల యాదగిరి, సీఈఓ కృష్ణ, పోతగల్ల బాలయ్య, చింతల బాలరాజ్, దోమకొండ సుదర్శన్, సిబ్బంది బిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో

# ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

సిద్దిపేట ప్రజాజ్యోతి :సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 7, 9, 10 వ తరగతి చదవడానికి ఆసక్తిగా ఉన్న విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేంద్రీయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటివరకు 158 అడ్మిషన్లు చేసామని ఇంకా 13 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. తరగతుల వారిగా ఏడవ తరగతికి మూడు సీట్లు, 9వ తరగతికి మూడు సీట్లు, అలాగే పదవ తరగతికి ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ లోపు ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

## – సిద్దిపేట ఏసీపి రవీందర్

సిద్దిపేట ప్రజాజ్యోతి :సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్స్, సస్పెక్ట్ లకు గంజాయి కేసులో ఉన్న నిందితులకు సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సత్ప్రవర్తన గురించి అవగాహన కల్పించారు సిద్దిపేట ఏసీపి రవీందర్, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రౌడీషీటర్లు పై నిరంతరం నిఘా కొనసాగుతుందని భూకబ్జాలు సెటిల్మెంట్లు లలో తల దూర్చిన, అల్లర్లకు పాల్పడిన, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్చకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, ఆవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మరియు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు.. సాధారణ ప్రజల లాగా రౌడీ షీటర్లకు వారి కదలికల పై కార్యకలాపాలకు నిఘా ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని, తీవ్రతరమైన నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితిలలో ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పి, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముందుకు సాగుతాం అన్నారు. సివిల్ పంచాయితీలలో, భూ పంచాయితీల విషయాలలో కలుగ చేసుకోని బెదిరింపులకు పాల్పడడాలు, ఎక్కడైన నేరాలకు పాల్పడిన, మహిళలపై వేధింపులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సప్త ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరి వృత్తి వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని, ముందు ముందు వీరి పై కూడా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందనీ, ప్రశాంతంగా బతకాలని, అలాంటి వారికీ పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భవిష్యత్తు లో కూడా ఎలాంటి గొడవలకు వెళ్లకుండా సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు. గంజాయి కేసులో ఉన్న నిందితులపై నిఘా ఉంటుందని గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉన్నట్లు ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, మరియు అక్రమ రవాణా చేయమని, సత్ప్రవర్తనతో ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రూరల్ సర్కిల్ ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్ ఎఫ్ రావు డైనమిక్

# సీఎంతో కలిసి అసెంబ్లీ అభివృద్ధికి కృషి

- మీ కార్యక్రమాలను కాపీ చేయవలసిన గతి పట్టలేదు మాకు
- 12 సంవత్సరాలు నీ పదవీకాలంలో చేసింది సర్వనాశనం
- నీ సొంత గ్రామానికి పనిచేయని నీవు నియోజకవర్గానికి ఏం చేశావు
- అక్రమార్జన కమిషన్లు ప్రజల సొమ్ము దోపిడీ
- మీరు ఒక్కడి కొడితే మేము నాలుగు వేస్తాం
- మర్యాదకు మర్యాద గౌరవానికి గౌరవం ఇదే మైనంపల్లి ఆదర్శం
- పేట నూతన నియోజకవర్గమే మైనంపల్లి లక్ష్యం
- టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు



రామాయంపేట ప్రజా జ్యోతి జూలై 5 నూతన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు కొబ్బరికాయల వితరణ పై కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే మధ్యలో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి గత వారం రోజులుగా అధికార వర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సారథ్యంలో రామాయంపేట మున్సిపల్ పరిధిలో అనేక శంకుస్థాపళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన మొదలుపెట్టడంతో నిర్వహిస్తున్న ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు కాంగ్రెస్ ఎక్కడ కూడా నిధులు తేకుండానే పాత ప్రోసెడింగులు నిధులపైనే కాంగ్రెస్తెచ్చినట్టు ప్రకటించుకుంటున్నారని అసలు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి గాని ఎమ్మెల్యే చొరవతో కానీ ఎటువంటి అభివృద్ధి పనుల నిధులు రాలేవని ఆమె శుక్రవారం పార్టీ కార్యాలయంలో విమర్శించడం పట్ల అధికార కాంగ్రెస్ పార్టీ శనివారం ఎదురుదాడికి దిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్గం టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్రావు స్వగృహంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కానీ అధికారంలో 12 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన పద్మ దేవేందర్ రెడ్డి ఎక్కడ అభివృద్ధి పనులను చేయకుండా రామయంపేట పట్టణాన్ని మెదక్ పట్టణాన్ని అభివృద్ధిలో సర్వ నాశనం చేసిందని ఆరోపించారు నూతనంగా ఎమ్మెల్యేగా పదవిలో ఉన్న మైనంపల్లి రోహిత్ రావు డైనమిక్ ఎమ్మెల్యేగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉంటూ నియోజకవర్గం రామాయంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నాడని అన్నారు కానీ పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించినట్లు ఎక్కడ నిధులు టిఆర్ఎస్ పార్టీ కానీ మంజూరు చేయలేదన్నారు అంతే కాకుండా వచ్చిన నిధులను ఎన్నడు కూడా ఖర్చు అభివృద్ధి చేయలేదని అందుకే రోహిత్ రావు కొత్త నిధులను అభివృద్ధి వైపు తీసుకొస్తున్నాడని ఆయన స్పష్టం చేశారు తాను ఇంకా ఎమ్మెల్యే పదవిలో ఉన్నట్లు కలలు కంటున్న పద్మాదేవేందర్రెడ్డి ప్రశ్నలు కురిపించడం మానుకోవాలని ఆయన సూచించారు తమ అధినేత కేసిఆర్ చేసిన అభివృద్ధి పనులే నిధులే అన్న ఆమె మాటలకు కేసీఆర్ చెప్పినవి ప్రజలను నమ్మించి మోసం చేసినవి ఏ ఒక్క పథకం నిజం కావని అంతా బోకస్ అన్నారు అంతేకాకుండా రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఎన్నికలకు మూడు రోజులు ముందు ఎటువంటి గెజిట్ లేకుండా ప్రకటించారన్నారు పార్టీ ఓడిపోతున్న అలా ప్రకటించి ఇలా చేతులు దులుపుకున్నారని ఎక్కడ దానికి అధికారిక ధృవీకరణ లేదని అన్నారు మరి మీరు కూడా దీన్ని కొనసాగించాలి కదా అని విలేకరులు ప్రశ్నించగా ఇప్పుడే దానిని నూతనంగా గెజిట్ తో పాటు పూర్తి అధికారి మరియు సిబ్బందిని పనులను కొనసాగుతాయని అన్నారు తన సొంత గ్రామానికి కూడా ఏ పని చేయని పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ నియోజకవర్గాన్ని కూడా సర్వనాశనం చేసిందని ఆయన ఆరోపించారు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గతంలో రామాయంపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక కార్యాలయాలను తీసుకురావడం జరిగిందన్నారు తాను పదవి కాలం ముగిసి పోతుందన్న సమయంలో కూడా పోలీస్ స్టేషన్ ను మంజూరు చేసిన ఘనత మైనంపల్లి హనుమంతరావు రామాయంపేట జనాభాను పెంచడంతోపాటు అభివృద్ధికి కావలసిన అనేక కొత్త మార్గాలను అన్వేషం జరుగుతుందన్నారు ఓటర్ లిస్టు పెంచడంతోపాటు ది లిమిటేషన్ల లో రామాయంపేట నియోజకవర్గానికి పూర్తి శాయశక్తులను ఉపయోగించి తిరిగి రామాయంపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తామని మైనంపల్లి హనుమంతరావు హామీ ఇచ్చారని ఆయన మార్గంలో ప్రజలు అన్ని వర్గాల నాయకులు యువజన సంఘాలు విద్యార్థి నాయకులు కుల సంఘాలు కదిలి రావాలని నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు కేసులు పెడుతున్నారని దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపణపై ఆయన మాట్లాడుతూ మర్యాదగా ఉంటే మర్యాద వస్తుందని గౌరవంగా ఉంటే గౌరవం ఇస్తామని ఇష్టం ఉన్నట్టు ప్రవర్తిస్తే తప్పనిసరిగా కేసులు పెట్టడం జరుగుతుందన్నారు మీరు ఒకటి కొడితే మేము 4 వడ్డీ ఇస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై రమేష్ రెడ్డి అల్లాడి వెంకటేష్ చిలుక గంగాధర్ సుందర్ సింగ్ బైరం కుమార్ పుట్టి సందీప్ కుమార్ దేవుని నర్సింలు దేమే యాదగిరి చింతల స్వామి చిలుక స్వామి విప్లవ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య కనుగుణంగా

# ఉపాధ్యాయ పోస్టులను సర్దుబాటు చేయాలి




సిద్దిపేట ప్రజాజ్యోతి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ ఉపాధ్యాయ భవన్ లో శనివారం జిల్లా అధ్యక్షులు సిహెచ్. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియే ట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య కనుగునంగా సర్దుబాటు చేయాలని, విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలల్లో సరిపోను పద్యాలు లేనందున తీవ్రంగా నష్టపోతున్నా యనీ, బడిబాటలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరిన పాఠశాలలను విద్యాశాఖ గుర్తించాలన్నారు .విద్యా శాఖలో పర్యవేక్షణ అధికారాలు ఎంఈఓ లకు మాత్రమే ఉండాలని, ఉపాధ్యాయుల ద్వారా పర్యవేక్షణ చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలల నుండి వేతనాలు, బిల్లులు అందడం లేదని వెంటనే బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .నాలుగు నెలల నుండి స్కావెంజర్ల వేతనాలు రావడం లేదని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .కొత్తగా ప్రాథమిక పాఠశాలలో యూకేజీ నుండి ప్రారంభమైన వాటికి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక తరగతి గది నిర్మించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు తెలుగు హిందీ వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ 2023 నుండి రావాల్సిన పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నరేందర్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ ,రామ్ రెడ్డి ,పాపిరెడ్డి, నరసింహారెడ్డి ,శివాజీ మల్లేశం ,సత్య కృష్ణ, శ్రీనివాస్ ,రాములు ,అజీజ్ ,రాష్ట్ర కౌన్సిలర్ లు రాజులు ,జమీర్ మోహియోద్దీన్, రామస్వామి ,మండల నాయకులు కృష్ణ ,శ్రీనివాస్, రామచంద్రం ,హరికృష్ణ, సుధాకర్ రెడ్డి ,శ్రీధర్, బాల రాజు ,కనకయ్య, రామకృష్ణ, సుధాకర్ ఎల్లం, రాజు నాగరాజు, విద్యాసాగర్ ,నరసయ్య, దేవ ఋషి ,రవీందర్ రెడ్డి, నర్సింహులు సత్తయ్య, రాజసింహ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో పేదలకు అన్యాయం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నా ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులపైన చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నిర్మలకు వినతిపత్రం



జగదేవపూర్ : జూలై 05(ప్రజాజ్యోతి) మండల పరిధిలో గ్రామాల్లో నిరుపేదలకు అన్యాయం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నా ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శుల పైన చర్యలు తీసుకోవాలని జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు తహశీల్దార్ నిర్మల కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ ఎంపీడీఓ రాంరెడ్డి గ్రామ కార్యదర్శులు అధికార పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలుగా మారినారానిన్నారు. గ్రామాలలో గుడిసెలల్లో, ప్రభుత్వ స్కూల్స్ లల్లో కమ్యూనిటీ హాల్ లలో నివసిస్తున్న వారికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా వారికీ అన్యాయం చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చాట్లపల్లి లో ఇల్లు వచ్చిందని గుడిసెను తీసివేయండి అని అధికారులు చెప్పితే గంట స్వప్న అనే మహిళా వారికీ వున్నా గుడిసె తీసివేసి ఇల్లు కట్టుకుందాం అంటే ఇప్పుడు లిస్ట్ లో ఇల్లు రాలేదు చెబితే వారు రోడ్డున పడిన పరిస్థితి అక్కడ ఉంది అన్నారు. మునిగడప లో దౌలాపూర్ తిమ్మాపూర్ లో ఇలా జగదేవపూర్ మండల వ్యాప్తంగా వున్నా అన్ని గ్రామాలలో ఇలాంటి పరిస్థితి ఉందన్నారు. రాజకీయ పార్టీ నేతలకు వత్తాస్తూ పలుకుతూ పేదలకు అన్యాయం చేస్తున్న అధికారుల ను విధులనుండి తొలగించి పేదలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గడ్డం సురేందర్ నర్సాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక నరసింహులు ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కడప కుమార్,గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక కనకయ్య తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు పోసాన్ పల్లి రమేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – ఎస్ఐ చంద్రమోహన్



జగదేవపూర్: జూలై 05(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో నిర్మల్ నగర్ గ్రామ సమీపంలో హోలీ క్రాస్ జూనియర్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శనివారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సోఫియా,గజ్వేల్ షీటీమ్ బృందం మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి

# రజక సంఘం ఆర్థిక సహాయం



జగదేవ్ పూర్ : జూలై 05(ప్రజాజ్యోతి) మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో అనారోగ్యంతో మృతి చెందిన రాచకొండ బిక్షపతి (62) కుటుంబానికి మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ మృతుడు రాచకొండ బిక్షపతి సీనియర్ లారీ డ్రైవర్ గా మండల ప్రజలకు సుపరిచితుడని పేర్కొన్నారు. బిక్షపతి మృతి ఆయన కుటుంబ సభ్యులకు తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. కాగా గత కొన్ని సంవత్సరాల నుంచి జగదేవ్ పూర్ మండల రజక సంఘం రజకుల సమస్యలు పరిష్కరిస్తూ మరోవైపు ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ క్రమంలో జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వడ్లకొండ శ్రీనివాస్ ఆకారం నర్సింలు రాచకొండ బాల్ నరసయ్య రాచకొండ శీను జాంగిర్ చేర్యాల సిద్దిపేట మార్కుక్ మండలాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పీర్లకు దట్టి సమర్పించిన మాజీ ఎమ్మెల్యే





**కొడంగల్ జులై 05 ప్రజాజ్యోతి :** కొడంగల్ పట్టణంలో పీర్ల పండుగ నువ్వు పురస్కరించుకొని పట్టణంలోని జామే మస్జీద్ దగ్గర గల పీర్ల మసీదు లో ప్రతిష్టించిన బీబీ ఫాతిమా అలీ అబ్బాస్, ఇమామ్ ఖాసీమ్ పీర్లకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి పూలు, దట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మజీద్ కమిటీ నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం.గౌసన్, వాహేద్ రజ, అబ్దుల్ సత్తార్, రహమాత్ ఖాన్, అమిర్ ఖాన్, సయ్యద్ మునీర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కన నిర్మించిన అక్రమ కట్టడాల తొలగింపు...



**తిరుమలగిరి జులై 5 (ప్రజాజ్యోతి) :** బోయినపల్లి హస్మత్ పేట రహదారిలో రోడ్డు పక్కన నిర్మించిన పలు అక్రమ కట్టడాలను ట్రాఫిక్ పోలీసులు శనివారం యుద్ధ ప్రాతిపదికన తొలగించారు.ఇటీవల హస్మత్ పేట,దుబాయ్ గేట్ తదితర ప్రాంతాలలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాల దృష్ట్యా,నిత్యం ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రజల ఫిర్యాదుల మేరకు ఈ అక్రమ కట్టడాలను తొలగించినట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు తెలిపారు.జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్,ట్రాఫిక్ డిసిపి లు రాహుల్ హెగ్డే,వేణుగోపాల్ రెడ్డి ల ఆదేశాల మేరకు ఈ అక్రమ కట్టడాలను తొలగించినట్లు ఎసిపి తెలిపారు.ప్రధాన రహదారులను ఆక్రమిస్తు, అనుమతులు లేకుండా ఏమైనా కట్టడాలు నిర్మించినట్లయితే వాటి పట్ల కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారిపై ప్రజాప్రయోజనాల వాజ్యం చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.గత కొద్దిరోజులుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని బోయినపల్లి ప్రాంతంలో రోడ్డు ఆక్రమణలు తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పిఎస్ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్‌కు ఆర్థిక సాయం అందించిన మిరియాల ప్రీతం



**శేరిలింగంపల్లి,జూలై 05 (ప్రజాజ్యోతి):** పిఎస్ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవం సందర్భంగా జూలై 6 2025 సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి నందు నిర్వహిస్తున్న కార్యక్రమానికి సహాయార్థం కోసం వచ్చిన పిఎస్ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్‌కి 50,000 ఆర్థిక సాయం అందించిన మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గవర్నమెంట్ స్కూల్స్, డైలీ వర్కర్స్ కుటుంబాలలోపై చదువులు చదవడానికి ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకి ఆర్థిక సాయం చేస్తూ వాళ్లకి ట్యూషన్ చెప్తూ పై చదువులు చదివిస్తూ మంచి కంపెనీలో జాబ్ వచ్చేంతవరకు వాళ్లకి ట్రైనింగ్ ఇస్తున్న పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎల్లప్పుడు సమస్త కి అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిర్యాల రాఘవరావు పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి శ్రీనివాస్, ట్రస్ట్ లో చదువుకుంటున్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**తిరుమలగిరి జూలై 5 (ప్రజాజ్యోతి) :** బోయినపల్లి సీతారాంపురంలోని సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి క్యాబినెట్ సభ్యుల అధికారిక నియామకాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ కల్నల్ ప్రశాంత్ పేట్కార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన విద్యార్థులను ఉద్దేశ్యించి మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో విలువైందని, అందుకే విద్యార్థి దశలోనే విద్యార్థులు శాస్త్రశుద్ధమైన క్రమశిక్షణ, సంకల్ప బలం, ధ్యేయపూర్వక నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ టిఏ రెడ్డి మాట్లాడుతు విద్యార్థి కేబినెట్ సంఘానికి ఎన్నికైన విద్యార్థులు నిజాయితీతో నిబద్ధతతో తమ నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించాలంటు సూచించారు. విద్యార్థులలో మూల్యాలు, అకాడమిక్ క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంతో ఒక మంచి రేపటిని నిర్మించగలిగే సామర్థ్యం వారిలో తీర్చిదిద్దాలనే పాఠశాల ప్రధాన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ టి బాల్ రెడ్డి, డైరెక్టర్ అరుణరెడ్డి, ప్రిన్సిపల్ కె సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిఎంఓఏ జిల్లా కార్యవర్గం ఎన్నిక..

**– జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు**



**తిరుమలగిరి జూలై 5 (ప్రజాజ్యోతి) :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు శనివారం జరిగాయి.జిల్లా అధ్యక్షునిగా కె.సాగర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తోట సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రదీప్ వర్మ, బాలకృష్ణ, కార్యదర్శులుగా రాహుల్, క్రిష్ణారెడ్డి, సభ్యులుగా వాజీద్ అలీ, లింగం, నవీన్ కుమార్ ఎన్నికయ్యారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షులు జీవన్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## వర్షాకాలంలో వచ్చే వ్యాధులు - నివారణా చర్యలపై అవగాహన



**తాడిబోయిన రామస్వామి**

**శేరిలింగంపల్లి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన అవగాహన కరపత్రాన్ని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల లహరి ఎస్టేట్ నందు విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీంద్ర కుమార్, సీఎం ఓ, హెచ్ సి యు హెల్త్ సెంటర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ లు విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసి తదనంతరం మాట్లాడుతూ... మనకున్న ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం వంటి మూడు కాలాలలో వర్షాకాలంలో వ్యాధులు (సీజనల్ డిసీజెస్) ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అతిసారం, డెంగ్యూ, మలేరియా, మెదడువాపు వ్యాధి, కోవిడ్25 వేరియంట్ లాంటి వ్యాధులు విజృంభిస్తాయి. మానవుడు జీవితంలో తను అనుకున్నది సాధించాలంటే సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. కావున కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొన్నచో మన ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుంది. మనం తినే భోజనము సరైన వేళలలో తీసుకోవడం మంచిది. వీలైనంతవరకూ బయటి ఆహారాన్ని వినియోగించడం మానాలి. ఆహారాన్ని, ఆహార పదార్థాలను తగు పాళ్ళలో ఉడికించి వేడి పదార్థములనే తినాలి. ఐసు క్రీము, కూల్ డ్రింక్స్ వంటి వాటిని పరిశుభ్రంగా ఇంట్లోనే తయారు చేసుకుని వాడటం మంచిది.నాణ్యతా ప్రమాణాలను పాటించే కంపెనీల ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి. ఆహార పదార్థాలపై ఈగలు, బొద్దింకలు వంటి కీటకాలు వాలకుండా చూసుకోవాలి.భోజనానికి ముందు ప్రతి సారి చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.పరిసరాలను శుభ్రంగ ఉంచుకోవాలి.కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి. ప్రజలు అనారోగ్యం బారిన పడడానికి మూడే కారణాలు. 1.మనం తినే ఆహారం. 2.త్రాగే నీరు. 3.పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత. నిత్యము యోగా, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయాలి.తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ తాజా ఆకుకూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలి. అలాగే పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. వ్యాధి చికిత్స కన్నా నివారణ మిన్న కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా పై జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్, సభ్యులు జి.వి .రావు, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, వాణి సాంబశివరావు,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందే విధంగా బోనాల జాతర



**తిరుమలగిరి జులై 5 (ప్రజాజ్యోతి) :** మన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే విధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 268దేవాలయాలకు బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం1కోటి 62లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే,డిప్యూటీ మేయర్ శ్రీలత,కార్పొరేటర్ లు, అధికారులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మన సంస్కృతి,సాంప్రదాయాలను చాటిచెప్పే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో డిమాండ్ చేసినా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసారని ఆయన గుర్తుచేశారు. బోనాల ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకే కాకుండా ప్రైవేట్ ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదే విధానాన్ని కొనసాగిస్తు ప్రస్తుత ప్రభుత్వం దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తుండటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆలయాల అలంకరణ, బోనాల ఉత్సవాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల13న జరిగే మహంకాళి జాతర,14న నిర్వహించే రంగం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని,అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తు ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగేలా అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుర్మ హేమలత, టి మహేశ్వరి, కొంతం దీపిక,సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్ శర్మ,శ్రీదేవి, మహంకాళి ఆలయ చైర్మన్ కామేష్, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల వద్ద అధిక కమిషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవు



**– రైతు సంక్షేమమే మాకు ముఖ్యం**
**– గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 05 (ప్రజాజ్యోతి) :** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో శనివారం ఉదయం నిర్వహించిన కమిషన్ ఏజెంట్స్ సమావేశంలో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రసాద్ తో కలసి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఇతరుల లైసెన్స్ పేరుతో నడుస్తున్న బినామీ ఏజెంట్లపై చర్యలు,కమిషన్ ఏజంట్లు తీసుకోవాల్సిన బాధ్యతలపై చర్చించడం జరిగింది.మార్కెట్ బయట రైతుల ముసుగులో నడుస్తున్న దళారి వ్యవస్థ పై కూడ చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర చారి,సభ్యులు మచ్చేందర్ రెడ్డి, లక్ష్మి,గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి,అంజయ్య, ఇబ్రహీం,జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, నవరాజ్, రఘుపతి రెడ్డితో పాటు మార్కెట్ కార్యదర్శి ఎండి వహీద్, రాఘవేంద్రతో పాటు కమిషన్ ఏజెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం



**– రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి చిన్నారుల జీవితాలలో వెలుగులునింపండి**
**– పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** చందానగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్తా గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు గజ్జల యోగ నంద్,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం బ్లడ్ బ్యాంకుల్లో రక్తం తగ్గిపోతుండడంతో తలసేమియా, ఇతరత్రా వ్యాధిగ్రస్తులకు రక్తం ఉపయోగపడుతుందని, రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని,అన్ని దానంల కన్న రక్త దానం గొప్పది అని, రక్తదానం చేద్దాం ఇతరుల ప్రాణాలు కాపాడండి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రమాదం జరిగినప్పుడు, ప్రసవ సమయంలో, అనారోగ్యం పాలైనప్పుడు రక్తం అవసరం చాలా ఉంటుందన్నారు.రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని సార్లు రక్తదానం చేసినా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఎవరు కూడా భయపడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ గారు కోరారు. యువతలో స్పూర్తిని నింపేలా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన ప్రతినిధులను పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పురస్కారాలను పీఏసీ చైర్మన్ గాంధీ అందజేయడం జరిగింది. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాతలు ప్రాణ దాతలతో సమానము అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రఘునాథ్ రెడ్డి,నరేందర్ బల్లా,పబ్బ మల్లేష్ గుప్త,గంప సత్యనారాయణ గుప్త, దారం లక్ష్మయ్య గుప్త,చిన్నం సత్యనారాయణ, కట్ట రవి గుప్తా,కంచర్ల వెంకటేష్ గుప్త,ఉట్కూరి శ్రీనివాస్ గుప్త,గౌరీ శంకర్ గుప్త,ముత్యాల శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త సంపత్ గుప్త,మురళి గుప్త,జయకృష్ణ గుప్త,ఐత భాస్కర్, గుప్త, కోటేశ్వర రావు గుప్త,పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృధ్వీ గుప్త,మల్లికార్జున్ గుప్త,కే వి గుప్త,నటరాజు గుప్త,సాయి బాబా గుప్త, మారం వెంకట్ గుప్త,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**– బిఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**– చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ప్రారంభం**



**కుత్బుల్లాపూర్ జులై 5(ప్రజాజ్యోతి) :** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే.శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రం వీడ వద్దని లోకానికి చాటిన మహా గురువు జగన్నాథుడు

**– గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్**



**శేరిలింగంపల్లి, జూలై 05 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల లో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ముఖ్య అతిథిలుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ ,హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు.కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది అన్నిఅన్నారు.ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు.ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు ,భక్తులు, మహిళలు, చిన్నారులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ ఈ వీ ఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల్ టౌన్, జూలై 5,(ప్రజాజ్యోతి)
శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ ఈ వీ ఎం గోడౌన్ కేంద్రంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి




సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ వి ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు శనివారం రోజు ఈవీఎం గోడౌన్ కేంద్రంను సందర్శించారు అని తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల రూరల్, జులై 05, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా నూకపెల్లి అర్బన్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు కలెక్టర్ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచనలతో డి ఆమ్ ఏచ్ ఓ ప్రమోద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య



శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి సుమారు 300 పైగా మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వారు మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ కాలనీ కమ్యూనిటీ సేవా కార్యక్రమాలు ముందుంచి నడిపించడం అభినందనీయమని, ఇలాగే కొనసాగాలని కొనియాడారు. అధ్యక్షులు కార్యక్రమంలో వైద్యులు, సంఘం అధ్యక్షులు రాజు, సి. చంద్రయ్య, బి.రాజు, నాగభూషణం, జగదీష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.జీ రాం హెల్త్ కేర్ ఉ వెల్ఫేర్ సొసైటీ ఉ చిత మెగా వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణలి

జగిత్యాల టౌన్, జులై05,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ కార్యాలయంలో ఉ



మ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సూచన మెరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ, అపోలో రీచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 2025 జులై 08 మంగళవారం రోజున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు జగిత్యాలలోని మున్సిపల్ పార్కు ముందు గల శుభమస్తు ఫంక్షన్ హాల్ ( టౌన్ హాల్ లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వార ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ( వైద్య శిబిరం ) ఏర్పాటు పోస్టర్ హెల్త్ కేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ మరియు సభ్యులు ఆవిష్కరించారు..

## అంబేడ్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

కొడిమ్యాల,జూలై 05,(ప్రజాజ్యోతి):
మండలం నాచుపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.
అధ్యక్షుడిగా చిర్ర అరుణ్,ఉపాధ్యక్షుడిగా బొడ్డెల్లి



లక్ష్మీనర్సయ్య,ప్రధాన కార్యదర్శిగా తాండ్రాల పోచయ్య,కోశాధికారిగా బర్ల లింగయ్య,ముఖ్య సలహాదారుడిగా చిర్ర సుధాకర్,కార్యనిర్వాహణాధికారిగా జాలిగేపు శేఖర్ ఎన్నికయ్యారు.కార్యవర్గాన్ని సంఘం సభ్యులు సత్కరించారు.

# అయ్యో మున్సిపాలిటీలోనే పారిశుద్ధ్య లోపమా.!

- అపరిశుభ్రంగా మున్సిపాలిటీ మరుగుదొడ్లు
- కన్నెత్తి చూడని అధికారులు
- కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తిప్పలు
- ఉన్నతాధికారులు దృష్టి పెట్టకపోతే

**అస్తవ్యస్తమే కోరుట్ల మున్సిపాలిటీ**

కోరుట్ల జులై 05 ప్రజాజ్యోతి ప్రతినిధి

మున్సిపాలిటీ పరిధిలో శుభ్రతను పాటించి ప్రజలకు పారిశుద్ధ్యలో లోపం లేకుండా చూసుకోవాల్సినా అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదనడానికి నిదర్శనంగా కోరుట్ల మున్సిపాలిటీలోని మరుగుదొడ్లు దర్శనమిస్తున్నాయి. కోరుట్ల పురపాలక సంఘం కార్యాలయంలో దాదాపు 200 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తుంటే కార్మికులు వాడుకునే మరుగుదొడ్లు మురికితో, అపరిశుభ్రంగా కార్యాలయానికి వచ్చిన ప్రజలకి దర్శనమిచ్చాయి. కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచలేని పురపాలక అధికారులు కార్మికులు కోరుట్ల పట్టణాన్ని ఏ విధంగా శుభ్రం ఉ ంచుతారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కోరుట్ల పట్టణంలో ప్రధాన రహదారుల్లో ఉన్న డ్రైనేజీలు సైతం అస్తవ్యస్తంగా ఉండడంతో అసలు





కోరుట్ల పట్టణానికి అధికారులు ఉన్నారా అని ప్రశ్నలు సైతం లేకపోలేదు. గతంలో ఉన్న అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోగా సస్పెండ్ అయిన విషయం తెలిసినప్పటికీ వచ్చిన అధికారులు కూడా అదే దారిలో నడుస్తున్నారా అని ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకి మహిళలకి కార్మికులకు సైతం దుర్వాసన వచ్చినప్పటికీ మరుగుదొడ్లను శుభ్రంగా చేయడం లేదని ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఇదిలా ఉంటే పలువురు విద్యావంతులు మున్సిపాలిటీకే పారిశుద్ధ్య లోపం కండ్లకు కట్టినట్లు కనిపించడంతో అధికారుల పనితీరు కండ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. ఓ పక్క వర్షాలు పడుతూ పట్టణ పరిధిలో దోమలు బీభత్సం చేస్తూ అమాయకపు ప్రజలు అనారోగ్య పాలవుతూ ఉన్నా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సమంజసం కాదని అంటున్నారు. పారిశుద్ధ్య కార్యాలయంలోనే పారిశుద్ధ్య లోపంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## లక్ష రూపాయలు విలువ గల డెస్క్ ల (బెంచీలు) వితరణ

జగిత్యాల టౌన్ జులై 5 (ప్రజా జ్యోతి)

జగిత్యాలజిల్లా కేంద్రంలోని వాణినగర్ గీతావిద్యాలయం ఉన్నత పాఠశాల 1995-1996 పూర్వవిద్యార్థులు లక్షరూపాయలు విలువగల బెంచీలు(డెస్క్ లు) గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1995-96 పూర్వ విద్యార్థుల బృందం పాల్గొని ఆనాడు వారు చదువుకున్న రోజులలో నేర్చుకున్న చదువుతోపాటు, అనేక సంస్కారాలను మరియు జీవితానికి ఉపయోగపడే వివిధ విషయాలు తరగతి గదులలో నేర్చుకొని ఈనాడు సమాజంలోని వివిధ రంగాలలో ఉ త్తమమైన వ్యక్తులుగా జీవనం కొనసాగిస్తున్నామని తెలియజేస్తూ గత స్మృతులను నెమరు వేసుకున్నారు... ప్రబంధకారిణిసమితిసభ్యులు, పూర్వవిద్యార్థులు జిట్టవేణి అరుణ్ కుమార్,మధుకర్,సత్యం,నరయ్య,



చింతా రమేష్ వైద్యులు, ఎన్నమనేని అశోక్ రావు, బండారు కమలాకర్ రావు, తాళ్లపల్లి లక్ష్మణరావు, అనంతుల కిషోర్, గడ్డం మహిపాల్ రెడ్డి, కంది రాజేశం,కట్టా చంద్రశేఖర్, బెజ్జంకి సంపూర్ణ చారి, మిరియాల వంశీకృష్ణ, శ్రీధర్,శ్రీకాంత్,ఆత్మచరణ్,, కృష్ణసాగర్,, శ్రీమతి స్వప్న, మోగులోజు శివకుమార్, శ్రీనివాసరావు, దేవయ్య మరియు ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్, జులై 5 ( ప్రజా జ్యోతి):
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్




కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మెయిన్ రోడ్, వార్డుల వెంట పారిశుద్య పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ,ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని,డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉ ండాలని ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా రెండు డబ్బాలో వేరుచేసి వార్డులోకి వచ్చే స్వచ్ఛ ఆటో లకు ఇవ్వాలని తడి పొడి చెత్త పైన అవగాహన కల్పించారు. ఇళ్లలోని ప్రజలు చెత్తను రోడ్లపై గాని ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని రోడ్లపై పడవేసేవారికి జరిమానా విధించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు వార్డు అధికారులు వినాయక్ , ఆర్ పి లు సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు....

సుల్తానాబాద్,జులై 05 ( ప్రజా జ్యోతి ) :

జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం సంప్రీత్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్,జి హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్,లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా 14 సంవత్సరాల బాలికల విభాగంలో




శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్,600 మీటర్ బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 6వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉ పాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు

## తైక్వాండో చాంపియన్ లను అభినందించిన బండి

చొప్పదండి, జూలై 5(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలానికి చెందిన తై క్వాండో ఛాంపియన్లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం



సన్మానించిఅభినందించారు.
జూన్ 23 నుండి 25వ తేదీ వరకు ఉ త్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్ లో జరిగిన జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో చొప్పదండి మండలం కు చెందిన పడకంటి కాశివిశ్వనాథ్, బుసారపు వెంకటేష్ గౌడ్, స్పందన, సౌమ్య, రాంచరన్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి 7 గోల్డ్ , 1 సిల్వర్ , 1 రజత పథకాలు సాధించారు. విద్యార్థులను బండి సంజయ్ అభినందించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని చొప్పదండి మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ లు సాధించడం చాలాసంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి ఉ చితంగా సైకిల్ లను 8,9 తేదీల్లోపంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, కోచ్ శ్రీగాధ సంతోష్, నేషనల్ రేఫరి రమ్య, పిల్లల తల్లిదండ్రులు పడకంటి రాజు, శ్రీగాధ లక్ష్మన్, బుసారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ అవమానించారని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

జగిత్యాల రూరల్, జులై 05, ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ కి చెందిన కాటిపెల్లి నిత్య(21) హైదరాబాద్ లోని కూకట్పల్లి హౌసింగ్



బోర్డ్ కాలనీలోని ఓ హాస్టల్లో ఉంటూ బీటెక్ 3%తీ౦% ఇయర్ చదువుతోంది. ఇటీవల నిత్యను చదువులో వెనుకబడ్డావంటూ స్నేహితులు వైష్ణవి, సంజన అవమానించారు. దీంతో ఇంటికి వచ్చిన నిత్య ఈ నెల 2న గడ్డి మందు తాగి ఆత్మహత్య కి పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదుతో స్నేహితురాళ్ళు వైష్ణవి, సంజనలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ తెలిపారు..

## పెండింగ్ స్కాలర్షిప్ కోసం తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన

జమ్మికుంట,జూలై05( ప్రజాజ్యోతి ):

విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని జమ్మికుంట తహాశీల్దార్ కార్యాలయం ముందు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు సిద్ధిక్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 3 సంవత్సరాల నుండి




విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రియంబర్స్మెంట్ బకాయిలు రాకపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు ఇవ్వాల్సిన సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మహేష్ సందీప్ రక్షక్ నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మిలీనియం పాఠశాల తల్లిదండ్రులకు ఓరియంటేషన్ సమావేశం

జమ్మికుంట, జూలై05( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో చదివించే విద్యార్థుల తల్లిదండ్రులకు శనివారం ఓరియంటేషన్ సమావేశం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ మూసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించడం కోసం లీడ్ అనే సంస్థతో అనుసంధానము అయ్యి విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పుస్తకంలో నేర్చుకున్న దానికంటే స్క్రీన్ ద్వారా నేర్చుకోవడం ద్వారా ప్రతి పాఠ్యాంశం అర్థవంతంగా విద్యార్థులు గుర్తుండిపోతుందని అన్నారు.. పాఠశాల లక్ష్యం, దార్శనికతను వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా విధానాన్ని పిల్లల అభివృద్ధికి వారు తీసుకుంటున్న చర్యలని తెలిపారు. పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి చేరుకున్న తర్వాత విద్యార్థులచే ఏ విధంగా చదివించాలో ఎప్పుడు వారికి రెస్ట్ ఇవ్వాలో వివరించారు. విద్యార్థులను ఎప్పుడూ పక్కవారితో పోలుస్తూ అతని కంటే బాగా చదవాలని నిత్యం ఇబ్బందికి గురి చేయకూడదని వారిని చదవడానికి అవసరం అయిన వాతావరణం కల్పించాల వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు బోధించిన అంశాలని ఇంటి వద్ద తప్పనిసరిగా ప్రాక్టీస్ చేపించాలని అప్పుడే ప్రతి విద్యార్థి 100% అర్థం చేసుకొని చదవగలుగుతాడని తెలిపారు. కేవలం పాఠశాల పైనే విద్యార్థుల భవిష్యత్తుని ఆధారపడకుండా తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకొని ప్రతి అంశాన్ని పరిసర ప్రాంత విషయాలను కూడా విద్యార్థులకు తెలిపాలని కోరారు. అనంతరం లీడ్ సంస్థ ప్రతినిధులు అనిల్ ఐశ్వర్య హాజరై మాట్లాడుతూ తమ సంస్థ విద్యార్థులకు ఏ విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందిస్తుందో తల్లిదండ్రులకు వివరించారు. ఈ ఓరెంటేషన్ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ విశ్వనాథ రెడ్డి, వరుణ్ రెడ్డి ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఐదు రోజుల అకౌంటింగ్ సర్టిఫికేట్ కోర్సు తరగతులు

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక ప్రపంచంలో అన్ని రంగాలు అకౌంటింగ్ తో ముడిపడియున్నాయని,యస్.బి ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.కళాశాలలోని ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "ట్యాలీ విత్ జి.యస్.టి.శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్ కు దీటుగా అకౌంటింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ట్యాలీ వంటి సాఫ్ట్ వేర్ పై అవగాహన కలిగి ఉండటం ప్రతి మేనేజ్మెంట్ విద్యార్థికి అవసరమని తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు అకౌంట్స్ పై ఆసక్తిని పెంపొందించాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి.ధాత్రి తెలిపారు. విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్ వేర్ పై ల్యాబ్లో శిక్షణ అందించడం ద్వారా లెడ్జర్స్ ఎంట్రీ, కొత్త కంపెనీల అకౌంట్ల తయారిల పై ప్రాక్టికల్స్ తో అనుభవం సాధించారని తెలిపారు.జి.యస్.టి. వల్ల ఆర్థిక రంగంలో ఎన్నో మార్పులు సంభవించాయని మేనేజ్మెంట్ విద్యార్థులుగా మారిన అకౌంటింగ్ విధానాలపై అవగాహన తప్పని సరి అని, ఇటువంటి శిక్షణలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. చివరి రోజు విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్ ద్వారా సర్టిఫికేట్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ టి.రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి.శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు,డా యన్.శ్రీనివాసరావు,ఎం.బి.ఏ.విభాగ అధిపతి డా పి.రామకృష్ణ,టి.పి.ఒ.యన్.సవి కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# కృష్ణయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..

తల్లాడ, జులై 5 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి చెందిన గొల్లమందల కృష్ణయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ



సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బలవంతం లోకేశ్వరావు, నారపోగు జమలయ్య, గొల్లమందల శ్రీనివాసరావు, బలవంతం రవీంద్ర , తెల్లపుట్ట కృష్ణయ్య పాల్గొన్నారు.

# నల్లబోతుల కుటుంబానికి డాక్టర్ మట్టా పరామర్శ.

సత్తుపల్లి జూలై5(ప్రజా జ్యోతి).

పట్టణానికి చెందిన నల్లబోతుల ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. శనివారం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్



మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట గాదె చెన్నారావు,రవి,కుటుంబ సభ్యులు ఉ న్నారు.

# నానో యూరియా ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన

టేకులపల్లి,జూలై 05, ప్రజాజ్యోతి:
ఇల్లందు వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) లాల్చంద్, ఇలందు నియోజకవర్గం
ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ ఆధ్వర్యంలో శనివారం బేతంపూడి గ్రామంలో నానో యూరియా ఉపయోగించడం





వలన పంటకు చాలా లాభాలు ఉ ంటాయని రైతులకు అవగాహన కల్పించారు.అదే విదంగా సింగబోయిన రమేష్, బేతంపూడి గ్రామంలో ప్రత్తి పంటలో నానో యూరియా పిచికారి ప్రదర్శన చేయించారు.నానో యూరియా పిచికారి చేయడం వలన పూర్తి స్థాయిలో వినియోగం జరుగుతుంది అనీ తెలియ జేయడం జరిగినది. బచ్చల కూరి అశోక్ క్షేత్రమును సందర్శన చేసి అక్కడ కోర్రమీను,చేపల పెంపకం పై నీటి కుంట వలన లాభాలు గురించి రైతులకు వారు తెలియజేశారు. జాలాది శ్రీనివాస్ క్షేత్రమును సందర్శన చేసి మునగ మొక్కల పెంపకం గురించి నిమ్మతోటలలో పలు సలహాలు సూచనలు అందించారు. ఈ క్షేత్ర సందర్శనలో మండల వ్యవసాయి అధికారిని ఎన్ .అన్నపూర్ణ ,ఏ ఈ ఓ ప్రవీణ్ ప్రకాష్, ఆత్మ కమిటీ మెంబర్ బండారి నరసింహారావు, గంగ సిరి సతీష్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం... డాక్టర్ మట్టా.

సత్తుపల్లి జూలై5(ప్రజా జ్యోతి).

పట్టణంలోని ద్వారకాపురి కాలనీ రోడ్ నెంబర్ 8 బైబిల్ మిషన్ పాస్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేసేందుకు,గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ బయాప్సీ టెస్ట్ చేపించటం ఎంతో అదృష్టమని,లోపల ఏమి జరుగుతున్నది ఎవరికి తెలియదు కాబట్టి, ముందుగానే వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని, అదేవిధంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి



ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే వీధిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు జరుగుతుంటే పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, బిల్లులు వస్తున్నాయా, మంచిగా కట్టుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి చెందాలని నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావుగఫార్,వేల్పుల ప్రసాదు,రాజు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నిమ్స్ తరహాలో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి - ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, నున్నా నాగేశ్వరరావు

## డాక్టర్ డే సందర్భంగా పలువురు డాక్టర్లకు మెమెంటో అందజేత

## నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు ఆగస్టు 2న

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని,మెరుగైన వైద్యం



కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ,బివికె కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కు,గొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్. నున్నా నాగేశ్వరరావు ,మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహించడానికి ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐసీయూ బెడ్లు సంఖ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా తక్కువగా వున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బెడ్స్ లేక ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల వివిధ రాష్ట్రాల నుంచి, వివిధ జిల్లాల నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ వేలాది మంది పేషెంట్లు వస్తున్నారని, సౌకర్యాలు మరింత పెరిగేలా వైద్య సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ,రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా కల్పిస్తామని వారు తెలిపారు.డాక్టర్ డే సందర్భంగా మెడికల్ క్యాంపు కు ప్రతి నెల నెలా తప్పకుండా టైం ఇస్తున్న ప్రముఖ డాక్టర్లు సి.భారవి, పిల్లలమర్రి సుబ్బారావు,జెట్ల.రంగారావు,జి.రాజేష్ వెంకటేశ్వర్లు,భాస్కర్,రమణా రెడ్డి తదితర డాక్టర్లకు మెమెంటో అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్,నరసింహారావు,సుధాకర్ ,శివనారాయణ, పి ఝాన్సీ,వాసిరెడ్డి వీరభద్రం, జె వెంకన్న బాబు, పి వాసు,అఫ్జల్ ,పి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# మండల నూతన తహసీల్దారుగా శ్రీనివాస్ యాదవ్ పదవి బాధ్యతల స్వీకరణ

ఆళ్ళపల్లి జులై5ప్రజా జ్యోతి

మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో శనివారం నూతన తహసీల్దారుగా శ్రీనివాస్ యాదవ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాస్ యాదవ్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జబ్బ ఎర్రయ్య, ఆర్ఐ రామయ్య, జూనియర్ అసిస్టెంట్లు రాము, శివాజీ, శ్రీలక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ కవిత, అటెండర్లు అప్పయ్య, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



# విత్తన సేకరణ ఛాలంజ్ లో ముత్తారపుకట్ట పాఠశాలకు మొదటి స్థానం

ఇల్లందు, జులై 5, ప్రజాజ్యోతి:
ఇల్లందు మండల స్థాయి విత్తన సేకరణ ఛాలెంజ్ లో యంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాల మొదటి స్థానంలో నిలించిందని యంఈఓ ఉ మాశంకర్ అన్నారు. శనివారం నిర్వహించిన మండల స్థాయి పోటీలలో




జిహెచ్ఎస్, జెబిఎస్ ఇల్లందు, జడ్పిహెచ్ఎస్ 21 పిట్ ఇల్లందు, జిహెచ్ఎస్ మెయిన్ రోడ్, జడ్పిహెచ్ఎస్ చల్ల సముద్రం, జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్, జడ్పిహెచ్ఎస్ కొమరారం, జడ్పిహెచ్ఎస్ సుభాష్ నగర్ 7 కాంప్లెక్స్ నుండి కాంప్లెక్స్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఏడు పాఠశాలలు పోటీ పడడం జరిగింది. ఇందులో అత్యధికంగా అటవీ మొక్కల విత్తనాలు సేకరించిన యంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని యంఈఓ తెలిపారు. పాఠశాల తరుపున విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉ పాధ్యాయులు సంయుక్తంగా సేకరించి పాఠశాలను మొదటి స్థానంలో నిలిపారని జెబిఎస్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు లలిత, ముత్తారపుకట్ట పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరెం రవికుమార్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, లాలు, కల్పన, రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విత్తనాల సేకరణలో ఆశ్లేష ప్రతిభ.

అన్నపురెడ్డిపల్లి,జూలై 5, ప్రజా జ్యోతి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మార్గదర్శకత్వంలో అన్నపురెడ్డిపల్లి మండలంలోని పాఠశాలల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తనాల సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని షేక్ ఆశ్లేష 45 కేజీల విత్తనాలు సేకరించి, మండల స్థాయిలో తన పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడానికి తోడ్పడింది. ఆమెను మండల విద్యాశాఖాధికారి ఉ ండేటి ఆనంద కుమార్ ప్రత్యేకంగా అభినందిస్తూ రూ.500 బహుమతిగా అందజేశారు. విత్తనాల సేకరణలో ఉపాధ్యాయుల పాత్రను కూడా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లు శిరీష, నాగమణి, మండల కంప్యూటర్ ఆపరేటర్ వెంకట రమణ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ అంగోత్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, విద్యార్థులు సేకరించిన విత్తనాలను అటవీ శాఖతో కలిసి నాటతామని తెలిపారు.



# మండలంలో లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ పర్యటన

ఇల్లందు, జులై 5, ప్రజాజ్యోతి:
ఇల్లందు మండలంలో లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్, డిఆర్డిఓ విద్యా చందన శనివారం పర్యటించారు. రొంపేడు గ్రామంలో మంజూరైన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కోసం రెవెన్యూ శాఖ మంజూరు చేసిన స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నాయకులగూడెం గ్రామంలో ఉపాది హామీ పథకం, ఐకెపి సేర్ప్ ద్వారా మంజూరైన పౌల్ట్రీ మదర్ యూనిట్ నిర్మాణం పనులు పరిశీలించి లబ్ధిదారురాలు చీమల కోటమ్మతో మాట్లాడుతూ గతంలో అనుభవం, కోళ్ల పెంపకంపై తగు జాగ్రత్తలు, వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉ ండాలని సూచించారు. ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. 3 లక్షలు, ఐకెపి ద్వారా సంఘ బ్యాంకు లోన్ రూ. 2 లక్షలతో నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. మెటీరియల్, నిర్మాణం పనులను నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈజీఎస్ పేమెంట్ త్వరగా చేయాలని కోరారు. సామాజిక భద్రతా పథకాలు ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, స్వయం సహాయక సంఘ సభ్యులు కుటుంబ సభ్యులు ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు చేయించుకోవాలన్నారు. వాటితో పాటుగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రభుత్వం అందించే వ్యాపార రుణాలు ఉపయోగించుకోవాలని కోరారు. బోజ్జాయిగూడెం గ్రామంలో కమ్యూనిటీ శానిటరీ టాయిలెట్స్ లక్ష్మీ గ్రామ సంఘం, మహిళా సంఘ సభ్యులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలు కొలతలు పరిశీలించారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక కళాసారథులు బాలు, స్నేహ కళాబృందం వారు సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వినియోగంపై పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దన్ సింగ్, ఎంపీఓ చిరంజీవి, సీసీ కొమ్మాలు, సెక్రటరీలు అన్వేష్, మౌనిక, పాషా, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మీబాయి, విఓఏలు రమాదేవి, సోమయ్య మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## బీజేపీ విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టంలేదు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే



రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేదని విమర్శించారు.

## అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు?

మొదటిపేజీ తరువాయి..

సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్ఎస్ సిద్ధంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ



కెసిఆర్ అందుకు సిద్ధంగా లేడని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి మీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మీరు పరిపాలించారు. ఇప్పుడు అదే మీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ మీద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణల ముందు... మీ గతాన్ని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్ధతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గడ్డం పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

హిందువుల మొదటి పండుగ తొలి ఏకాదశి. ఈ తొలి ఏకాదశి పర్వదినం నుంచే పండగలు ప్రారంభమవుతాయి అని లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఈ క్రింది విధంగా వివరించారు ఇప్పటి నుంచి వరసగా వినాయక చవితి, దసరా , దీపావళి , సంక్రాంతి పండగలు ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి. ఏకాదశి అత్యంత ముఖ్యమైన ఉపవాసాలలో ఒకటి. హవన యజ్ఞం, వేద ఆచారాల కంటే ఏకాదశి ఉపవాసం ఎక్కువ ఫలవంతమైనదిగా చెబుతారు. ఈ రోజున విష్ణువును పూజించి, ఉపవాసంఉండటంఆచారం.హైందవ సంప్రదయంలో తొలి ఏకాదశి పండుగకి విశేషమైన స్థానముంది. దీన్నే శయని ఏకాదశి లేదా హరివాసరం లేదా పేలాల పండుగ అని కూడా పిలుస్తారు.ఈ సంవత్సరం జూన్ 26 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది

# నేడే తొలిఏకాదశి

## ఈ ఏకాదశితోనే పండగలు ప్రారంభం



ఒకవేళ కుదిరితే రాత్రంతా జాగరణ చేయాలి. నిర్మలైన మనస్సుతో విష్ణు సహస్రనామ పారాయణ, విష్ణు భాగవతాన్ని పఠించడం చేయాలి. మరుసటి రోజు అంటే ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. ఈ తొలి ఏకాదశి రోజున ఆవును

### తొలిఏకాదశి రోజు ఏం చేయాలి

**ఈ ఏకాదశి రోజున ఉపవాసం ఆచరించాలి**

పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని కూడా చెబుతారు. తొలి ఏకాదశి రోజు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పిత్ళ దేవతలకు ఎంతో ఇష్టమట. అలాగే.. ఈ కాలంలో వాతావరణ పరిస్థితులు కూడా మార్పులు వస్తాయి కాబట్టి శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుందట. కనుక ఏకాదశి రోజు ఆలయాల్లో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా ఇప్పటికీ వస్తోంది.అని తొలిఏకాదశి విశిష్టతను అర్చకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వివరించారు

జగిత్యాల, జులై 05, ప్రజాజ్యోతి: ఈ ఏడాది 2025 జులై 6వ తేదీన ఈ తొలి ఏకాదశి పండుగ వచ్చింది అని లక్ష్మి నరసింహ స్వామీ ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వివరిస్తూ ఏకాదశి అంటే 11 అని అర్థంఇందులో విశేషం అంటే ఏమిటంటే.. మనకుండే 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు.. వీటన్నింటినీ కలిపి పనిచేయించే మనస్సు (అంతరేంద్రియం). ఈ 11 ఇంద్రియాలు ఏకోన్ముఖంగా శ్రద్ధతో శ్రీ మహావిష్ణువును స్మరించే సమయమే ఈ ఏకాదశి పండుగ. ఈ నేపథ్యంలో తొలి ఏకాదశి పండుగ విశిష్ట, పూజా విధానం గురించి వివరణగా చెపుతూ సాధారణంగా ఒక ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు వచ్చే ఏకాదశినితొలిఏకాదశిగాపిలుస్తారుహిందూ పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై సుమారు 4 నెలల పాటు శయనిస్తాడు. అనంతరం అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే కార్తీక శుద్ధ ఏకాదశి (ప్రబోధినీ ఏకాదశి) రోజున శ్రీమహావిష్ణువు తిరిగి మేల్కొంటాడట. శ్రీ మహావిష్ణువు నిద్రించే ఈ 4 నెలల్ని చాతుర్మాసాలుగా అభివర్ణిస్తారు. తొలి ఏకాదశి నుంచి ఈ నాలుగు నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు.వాస్తవానికి ఈ పరిణామాలను పరిశీలిస్తే.. ఈ సమయంలో ప్రకృతిలో జరిగే మార్పులే (పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాల గమనాలు) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఈ సమయంలో బాగా గమనిస్తే.. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు తొలి ఏకాదశి రోజు నుంచి దక్షిణ దిశకు వాలుతున్నట్లు కనిపిస్తాడు. ఈ విధంగా సూర్యుడు దక్షిణ దిశకు మరలినట్లుకనిపించడందక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. అంతే కాకుండా ఇదే మాసంలో చాతుర్మాస వ్రతం కూడా ప్రారంభం అవుతుందిఎంతోమహిమాన్వితమైన ఈ తొలి ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే



అశ్వమేధ యాగం చేసినంత, 60 వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యఫలం లభిస్తుందని ఈ తొలి ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి హిందూ పురాణాలు చెబుతున్నాయి అని తెలిపారు మహాసాధ్వీ సతీ సక్కుభాయి ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించి మోక్ష సిద్ధి పొందని కూడా చెబుతారు. అంతటి విశిష్టత కలిగిన ఈ ఏకాదశి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడమే మన కర్తవ్యం.

## టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

మొదటిపేజీ తరువాయి..

24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ



ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

## భారీ వర్షాలు, వరదలతో హిమాచల్ అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.



### మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకి, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

### శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

హైదరాబాద్,జూలై5(ప్రజాజ్యోతి): కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967